### రజక సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణ రజక సంఘం భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయంలో రజక సంఘం ప్రతినిధులు చిరుమర్తిని కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ త్వరలో పట్టణంలో మోడ్రన్ దోబి ఘాటు నిర్మాణానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగిళ్ల వెంకన్న, యసారపు శ్రీను, పగిడిమర్రి రాజు, యసారపు సతీష్ యసారపు శంకర్ ఉన్నారు.




అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1


ఆదివారం 07 మే 2022


### ఐకేపీ, వీఓఏల సమ్మెకు చేపూరి రవీందర్ మద్దతు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఐకేపీ, వీఓఏలు గత 20 రోజులుగా చిట్యాల మండల కేంద్రంలో చేస్తున్న సమ్మెకు శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకులు చేపూరి రవీందర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి తన మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, పట్టణ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మాస శ్రీనివాస్, కోళ్ల స్వామి ,చికిలం మెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, ఇమ్మడి విజయ్ కుమార్, రావుల వెంకన్న, ఉంద్రాతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుపై కేంద్రం కత్తి



- పత్తి ప్యాకెట్ల ధర పెంపునకు నిర్ణయం
- గతంలో 450 గ్రాముల పత్తి ప్యాకెట్ ధర రూ.810
- ఇప్పుడు ఒక్కో ప్యాకెట్‌పై అదనంగా రూ.43 భారం పడే అవకాశం
- అయోమయంలో అన్నదాతల

నవతెలంగాణ-నల్లగొండ

**తెలంగాణ సర్కారు వ్యవసాయాన్ని పండుగలా చేయిస్తోంది. రైతన్న సంక్షేమం కోసం అనేక పథకాలు, ప్రోత్సాహకాలతో భరోసానిస్తున్నది. ఇందుకు పూర్తి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ముందుకుసాగుతున్నది. రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి, సాగు దం డుగ చేసేందుకు కంకణం కట్టుకున్నది. తాజాగా పత్తి రైతు నెత్తిన విత్తన భారం మోపేందుకు పావులు కదుపుతున్నది. విత్తన ప్యాకెట్లపై ధరల పెంపునకు గ్రీన్ సిగ్నలిచ్చేయగా బీజేపీ అనాలోచిత నిర్ణయాలతో రైతన్న బతుకు ఆగమయ్యే పరిస్థితి దాపురించింది. కేంద్రం లైన్ క్లియర్‌తో విత్తన కంపెనీలు ధరలు పెంచుకోనుండగా, ఒక్కో ప్యాకెట్‌కు రూ.43 నుంచి ఆ పైగా ధర చొప్పున పెరిగే అవకాశాలున్నాయి.**

మన పత్తికి అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. దీంతో యేటా పత్తి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలను రాష్ట్ర సర్కారు ప్రోత్సహిస్తోంది. కానీ, కేంద్ర ప్రభుత్వం రైతు సాగుపై కక్ష కట్టినట్టే వ్యవహరిస్తోంది. విత్తనాల ధరలు, ఎరువుల ధరలు పెంచుతూ పోతోంది. సబ్సిడీలు ఎత్తేస్తుండగా, రైతు పెట్టుబడి పెరిగిపోతోంది. దీంతో రైతు వ్యవసాయం భారంలా 'సాగు'తోంది. ఇదిలా ఉండగానే మూలిగే నక్కపై తాడి పండు పడ్డ చందంగా.. కేంద్రం పత్తి విత్తన ధరల పెంపునకు మరోసారి పచ్చజెండా ఊపింది. జిల్లాలో గత వానాకాలం 2021లో 6 లక్షల 40 వేలు ఎకరాలు, 2022లో 6 లక్షల47 వేలు ఎకరాల్లో పత్తి సాగైంది. ఏడాది వానాకాలంలో 6 లక్షల 50వేల ఎకరాల్లో రైతులు కాటన్ సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది. ఎకరాకు రెండు ప్యాకెట్లు చొప్పున 48వేల ఎకరాల పత్తి సాగుకు 13 లక్షల పైచిలుకు విత్తన ప్యాకెట్లు అవసరం కానున్నాయి.

**బీటీ-2 ప్యాకెట్ ధర రూ.43 పెంపు..**

మన వద్ద బీటీ-1, బీటీ-2 విత్తనాలనే రైతులు వినియోగిస్తున్నారు. అయితే అధిక దిగుబడులు, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకున్న రైతాంగం బీటీ-2నే ఎక్కువగా వేస్తున్నది. ఇదే రకాన్ని వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు సాగుకు అనుకూలమని సూచిస్తున్నారు. ఇక బీటీ-2 విత్తనాలు 450గ్రాముల ప్యాకెట్ల రూపంలో కంపెనీలు మార్కెట్లో ఉంచుతున్నాయి. ఒక్కో ప్యాకెట్ 2020-21లో రూ.730, 2021-22లో రూ.767, అదే 2022-23లో రూ.810గా పెరిగింది. అయితే తాజాగా కేంద్రం నిర్ణయంతో ప్యాకెట్‌పై రూ.43 పెరగనుంది. 2023-24 సీజన్ మరో రెండు నెలల్లోపు పత్తి పంట సీజన్ ప్రారంభం కానుండగా, అప్పుడు ఒక్కో ప్యాకెట్ రూ.853 ధరకు మార్కెట్లో దొరుకనుంది. జిల్లాలో 6 లక్షల 50వేల ఎకరాల్లో అంచనాలుండగా, ఒక్కో ప్యాకెట్‌పై రూ.43 పెరిగితే.. అన్నదాతలకు మరింత భారం భారం పడనుంది. యేటా దిగుబడులు తగ్గుతున్నాయని, పెట్టుబడులు పెరుగుతూ పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తన భారం వద్దంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.



**బీటీ-2 ధరపై గెజిట్ వచ్చింది..**

**సుచరిత జిల్లా వ్యవసాయ అధికారిని**

బీటీ-2 పత్తి ధరలపై కేంద్రం కమ్యూనికేట్ చేసింది. ఈ సీజన్‌లో అమలు చేస్తరు. గతంల బీటీ-2 ప్యాకెట్ 450 గ్రాముల ధర రూ.810గా ఉండే. ఇప్పుడు 43కు పెరిగే అవకాశం ఉంది. ధరల పెరుగదలపై గె జిట్ కూడా వచ్చింది. రైతుల గమనించాలే. క్ర యవిక్రయాలపై నిఘా పెడ్తం. అధికారులు, శా స్త్రవేత్తల సలహాలు తీసుకుని సాగు చేసుకోవాలి.



**విత్తనాలపై సబ్సిడీ ఇయ్యాలే..**

**కొండ వెంకన్న (రైతు కంచనపల్లి)**

యేటా పత్తి ధరలు పెరుగుతున్నయ్. బీటీ-2 ప్యాకెట్ ధర ఇప్పుడు రూ.43 పెరిగిందట. ఎట్లా..దున్నుకూళు.., కలుపు, ఎరువుల పెట్టుబడులు పెరిగినయ్. రోగాలు అత్తనయ్. దిగుబడి అత్తలేదు. నష్టపోతున్నం. రైతులను ఆదుకోవాలే. కేంద్రం సబ్సిడీలు ఇయ్యాలే. గిట్టుబాటు ధర పెరగాలే.

## నిరుద్యోగ నిరసన గర్జనను విజయవంతం చేయాలి

నల్లగొండ :హైదరాబాదులోని సరూర్నగర్‌లో ఈనెల 8న జరిగే నిరుద్యోగ నిరసన గర్జనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ అన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగ నిరసన గర్జనకు ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని, నిరుద్యోగులు ఈ సభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి,చర్లపల్లి గౌతం,ఎస్సీ సెల్ నల్గొండ పట్టణ అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్షుడు మధు, కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది నాంపల్లి నరసింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

**SUMMON NOTICE**

**BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA**

**FILE No. A.A/CF/No. 275 of 2022**

BETWEEN:

**M/S. Akshara Chit Funds Pvt Ltd.,** Bhongir Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District.

.............**DISPUTANT**

**AND**

**1)** Narsing Nagaiah, S/o. Sarvaiah, Age: 40 years, Occ: Business, R/o. H.No. 4-40, Nomula, Nakrekal Mandal, Nalgonda District.
**2)** Manadadi Sandhya, W/o. Ravinder, Age: 37 years, Occ: Business & Chit Pledge, R/o. H.No. 1-8-43/A3//5/C, Road No. 5, Srinivasa Colony, Suryapet, Suryapet District.
**3)** Kappala Saidulu, S/o. Narsaiah, Age: 38 years, Occ: Business & Chit Pledge, R/o. H.No. 2-14/1, Near Busstand, Utukoor, Nalgonda District.
**4)** Koutharapu Nirmala, W/o. Jagan Mohan Rao, Age: 44 years, Occ: Business & Chit Pledge Surity ABT01P-18, R/o. H.No. 6-124, Teachers Colony, Bibinagar, Bhongir, Yadadri Bhongir District.
**5)**Karem Sagar Babu, S/o. Prem Kumar, Age: 32 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Bhongir Branch, R/o. H.No. 1-8-64, Kodithyala Complex, Bhongir Mandal, Yadadri Bhongir District.
**6)** Kappa Venkateswarlu Babu, S/o. Laxmi Narayana, Age: 36 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Bhongir Branch, R/o. H.No. 1-8-64, Kodithyala Complex, Bhongir, Yadadri Bhongir District.
**7)** Vonne Saidulu, S/o. Dhanaiah, Age: 34 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet Branch, R/o. H.No. 1-2-270/45/A, MG Road, Suryapet, Suryapet District.
**8)** Konda Srinivas, S/o. Bondaiah, Age: 41 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet Branch, R/o. H.No. 1-2-270/45/A, MG Road, Suryapet, Suryapet District.
**9)** Koutharapu Veerajaneyulu, S/o. Nageswara Rao, Age: 51 years, Occ: Business & Chit Pledge Surity Kazipet-2 Branch, AZT01M-38, R/o. H.No. 6-112/8, Teacher's Colony, Bibinagar, Bhongiri, Yadadri Bhongir District.
**10)**Parepalli Vishwanadham, S/o. Narayana, Age: 49 years, Occ: Business & Chit Pledge Surity Suryapet Branch, AST06M-14, R/o. H.No. 5-22, Goldsmith Bazar, Chityala Mandal, Nalgonda District.
**11)** Yaragani Veerababu, S/o. Chandram, Age: 35 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet Branch, R/o. H.No. 1-2-270/45, MG Road, Surapet, Suryapet District.
**12)** Saragandla Sowjanya, W/o. Sathyanarayana, Age: 39 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet Branch, R/o. H.No. 1-2-270/45, MG Road, Surapet, Suryapet District.
**13)** Syed Mujeeb Ahmed, S/o. Moulana, Age: 30 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Kazipet-2 Branch, R/o. H.No. 4 & 5, 1st Floor, Fathima Complex, Fathima Nagar, Kazipet Mandal, Warangal District.
**14)** Sunkari Premika, W/o. Madhu, Age: 26 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Kazipet-2 Branch, R/o. H.No. 4 & 5, 1st Floor, Fathima Complex, Fathima Nagar, Kazipet Mandal, Warangal District.

**....Defendants/Opponents/Respondents.**

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series ABT03M Ticket No. 04 which was sanctioned bearing prior sanction order No. 442/2017 and date on 02-11-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 5,29,161-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Dt.15-05-2023 At 11.00 A.M.,** in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR-NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX -NALGONDA.**

**SUMMON NOTICE**

**BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA**

**FILE No. A.A/CF/No. 264 of 2022**

BETWEEN:

**M/S. Akshara Chit Funds Pvt Ltd.,** KodadBranch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. .............**DISPUTANT**

**AND**

**1)** Maddela Yadagiri, S/o. Somaiah, Age: 38 years, Occ: Regional Manager, Suryapet RO, Akshara Chit Funds Pvt. Ltd., R/o. H.No. 1-7/4, Near Frogs Company, Pillalamarri, Suryapet District.
**2)** Yaggadi Venkat Ranga Prasad, S/o. Ramanadham, Age: 50 years, Occ: SGT, MPPS Kuthubshapuram, Garidepally(M), Emp Id: 1923234, R/o. H.No. 7-18, N. Annaram (V), Penpahad Mandal, Suryapet District.
**3)** Yaragani Gowree Shankar, S/o. Pitchaiah, Age: 52 years, Occ: Head Constable-1734, Nalgonda, R/o. H.No. 6-2-812/E4, Police Quarters, Ramagiri, Nalgonda Town, Nalgonda District.
**4)** Gundagani Karuna Sri, W/o. Venkateswarlu, Age: 58 years, Occ: SA (Eng), ZPHS Tirumalagiri (G), Chivemla (M), R/o. H.No. 1-6-103/2, V. T. Road, Suryapet, Suryapet District.
**5)** Syed Asfiya Jabeen, S/o. Saleem, Age: 34 years, Occ: Business, (M/s. Sama Dental Hospital, Suryapet), R/o. H.No. 1-4-207/A, Kuda Kuda Road, Suryapet, Suryapet District.

**....Defendants/Opponents/Respondents.**

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AKDT01P Ticket No. 31 which was sanctioned bearing prior sanction order No. 443/2017 and date on 02-11-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 4,82,988-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Dt.15-05-2023 At 11.00 A.M.,** in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.**

**SUMMON NOTICE**

**BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA**

**FILE No. A.A/CF/No. 268 of 2022**

BETWEEN:

**M/S. Akshara Chit Funds Pvt Ltd.,** Kodad Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. .............**DISPUTANT**

**AND**

**1)** Shanam Vijaya Shanthi, W/o. Veera Bhdraiah, Age: 32 years, Occ: Asst. Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Kodad Branch, R/o. H.No. 3-51/1, Ramapuram (V), Chilukuru Mandal, Suryapet District.
**2)** Doly Dayakar, S/o. Yellaiah, Age: 40 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Kodad Branch, R/o. H.No. 10-3-86/2, Mamillagudem, Khammam Urban, Khammam District.
**3)** Duggi Rama Devi, W/o. Sridhar, Age: 38 years, Occ: Agent, Akshara Chit Funds Pvt. Ltd., Kodad, R/o. H.No. 2-157, Cheruvukatta Bazar, Back Side Fish Market, Kodad, Kodad Mandal, Suryapet District.

**....Defendants/Opponents/ Respondents.**

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series ADKL03F Ticket No.33 which was sanctioned bearing prior sanction order No. NG270819P167 and date on 27-08-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 55,970-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Dt.15-05-2023 At 11.00 A.M.,** in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this

**DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.**

**SUMMON NOTICE**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA**

**FILE No. A.A/CF/No. 266 of 2022**

BETWEEN:

**M/S. Akshara Chit Funds Pvt Ltd.,** Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. .............**DISPUTANT**

**AND**

**1)** Maddela Yadagiri, S/o. Somaiah, Age: 38 years, Occ: Regional Manager, Suryapet RO, Akshara Chit Funds Pvt. Ltd., R/o. H.No. 1-7/4, Near Frogs Company, Pillalamarri, Suryapet, Suryapet District.
**2)** Vadde venkata Raman. S/o. Muthaiah, age: 49 years, Occ: Occ: Police Constable, Ananathagiri PS, R/o. H.No. 12-143/5/7, srinivasa Nagar, Near Bharath Public School, Koada Town, Suryapet District.
**3)** Ramavath Gangya, S/o. Farshya, Age:48 years, Occ: Jr. Assistant, ZPHS Neelaigudem, Thirpuraram(M), nalgonda, Empl. Id: 1953403, R/o. H.No. 5-75, Water Tank Thanda, Nadipahad Rural, Miryalguda Mandal, Nalgonda District.
**4)** Dhaniyakula Lingaiah, S/o. Sathyamaiah, Age: 38 years, Occ: Business, R/o. H.No. 5-78, Annaram(V), Penpahad Mandal, Suryapet District.
**5)** Kethavath Saida, S/o. Ramla, Age: 47 years, Occ: SA(Bio-Selence), Kolanupaka, Aler(M), Bhongir Yadadri District, Empl. Id: 1927239, R/o. H.No. 28-1039, Vidyanagar, Nera Water Tank, Miryalguda Mandal, Nalgonda District,

**...Defendants/Opponents/Respondents.**

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT03M Ticket No. 32 which was sanctioned bearing prior sanction order No. 333/2018 and date on 27-12-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 5,86,458-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Dt.15-05-2023 At 11.00 A.M.,** in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this

**DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.**

**SUMMON NOTICE**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA**

**FILE No. A.A/CF/No. 270 of 2022**

BETWEEN:

**M/S. Akshara Chit Funds Pvt Ltd.,** Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. .............**DISPUTANT**

**AND**

**1)** Saragandla Sowjanya, W/o. Sathyanarayana, Age: 40 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet, R/o. H.No. 2-6-146, Near Muthyalamma Temple, Suryapet, Suryapet District.
**2)** Saragandla Urmila, D/o. Chennaiah, Age: 42 years, Occ: Business & Chit Pledge Surity AST02G-07, R/o. H.No. 2-6-201/A, Near Muthyalamma Temple, Suryapet, Suryapet District.
**3)** Yaragani Veerababu, S/o. Chandram, Age: 34 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet Branch, R/o. H.No. 1-2-270/45/A, 1st Floor, Opp. SBI Bank, MG Road, Suryapet, Suryapet District.
**4)** Saragandla Sowjanya, W/o. Sathyanarayana, Age: 40 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet, R/o. H.No. 2-6-146, Near Muthyalamma Temple, Suryapet, Suryapet District.
**5)** Gundu Venkateswarlu, S/o. Lingaiah, Age: 32 years, Occ: Regional Verification Officer, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet Region, R/o. H.No. 2-86/7, Bangarugadda Bazar, Gattikallu (V), Athmakur (S) Mandal, Suryapet District.
**6)** Tangella Sridhar Raju, S/o. Narayana Raju, Age: 49 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Miryalguda, R/o. H.No. 18-1218, Ashok Nagr, Miryalguda Mandal, Nalgonda District.

**...Defendants/Opponents/Respondents.**

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGS04F Ticket No. 22 which was sanctioned bearing prior sanction order No. NG251019P200 and date on 25-10-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 29,489-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Dt.15-05-2023 At 11.00 A.M.,** in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.**

**SUMMON NOTICE**

**BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA**

**FILE No. A.A/CF/No. 276 of 2022**

BETWEEN:

**M/S. Akshara Chit Funds Pvt Ltd.,** Kodad Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. .............**DISPUTANT**

**AND**

**1)** Maddela Naga Laxmi, W/o. Yadagiri, Age: 35 years, Occ: Business, (Embroidery & Stiching Works), R/o. H.No. 1-7/4, Near Frogs Company, Rayanigudem, Suryapet, Suryapet District.
**2)** Nambury Sajeeva Reddy, S/o. Peri Reddy, Age: 35 years, Occ: PET, St. Xaviour High School, Suryapet, R/o. H.No. 1-1-436, Nehru Nagar, Suryapet, Suryapet District.
**3)** Duggi Rama Devi, W/o. Sridhar, Age: 38 years, Occ: Agent, Akshara Chit Funds Pvt. Ltd., Kodad, R/o. H.No. 2-157, Cheruvukatta Bazar, Back Side Fish Market, Kodad, Kodad Mandal, Suryapet District.
**4)** Maddela Yadagiri, S/o. Somaiah, Age: 39 years, Occ: Regional Manager, Akshara Chit Funds Pvt. Ltd., Suryapet, R/o. H.No. 1-7/4, Near Frogs Company, Rayani gudem, Suryapet, Suryapet District.

**....Defendants/Opponents/ Respondents.**

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AKDT06J Ticket No. 05 which was sanctioned bearing prior sanction order No. 281/2018 and date on 23-10-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 2,23,123-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Dt.15-05-2023 At 11.00 A.M.,** in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.**

## అమరవీరుల ఆశయాలను సాధించాలి

- చిట్యాల కృష్ణారెడ్డి వర్థంతి సభలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎర్రజెండా మరింత ఎరుపెక్కే విధంగా అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో శనివారం చిట్యాల కృష్ణారెడ్డి 15వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎర్రజెండా మరింత ఎరుపెక్కే విధంగా ప్రజా పోరాటాలు నిర్వహించి అమరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని సీపీఐ(ఎం) కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. చిట్యాల కృష్ణారెడ్డి ఈ ప్రాంతంలో ఎర్రజెండా నిర్మాణం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. అంతకుముందు రుద్రారం లక్ష్మీపురం గ్రామాలలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, నూకల జగదీష్ చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, మట్టపల్లి వెంకటేశ్వర్లు, పొదిలి శీను, గోవింద్‌రెడ్డి, వెంకటయ్య, లతీఫ్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జేపీఎస్‌ల సమస్యలను పరిష్కరించాలి



- వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం పూర్తయిందని, వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బండా శ్రీశైలం, పీ.నర్సిరెడ్డిలతో కలిసి సందర్శించి సంఘీభావం, సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్నారని, నోటిఫికేషన్ ప్రకారం ప్రొబేషన్ కాలం ఏప్రిల్ 2022కే పూర్తయ్యిందని తెలిపారు. అయినా మరొక్క సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో తీసుకొచ్చిందని, ఈ గడువు కూడా 11ఏప్రిల్ 2023తో ముగిసిందని, ఎందుకు రెగ్యులర్ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యదర్శులతో సుమారు 42 రకాల పనులను చేయిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదన్న ముఖ్యమంత్రి నాలుగేళ్ళ ప్రొబేషన్ గడువు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని గుర్తు చేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో వివిధ గ్రామాలకు అనేక అవార్డులు తీసుకురావడంలో వీరి పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన వీరి న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమస్యని రాష్ట్ర ప్రభుత్వం జటిలం చేస్తే పంచాయతీ కార్యదర్శులు చేసే ప్రతి ఉద్యమంలో సీపీఐ(ఎం) ముందుండి పోరాడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులనందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌లో భాగంగా పరిగణించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. జీవో నంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయతి కార్యదర్శులకు న్యాయం చేయాలి. పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశము కలిపించాలని డిమాండ్ చేశారు. జేపీఎస్‌లు చేసే నిరవధిక సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు జీ.నర్సింహా, నలపరాజు వెంకన్న, నల్లగొండ మండల బాధ్యులు చిప్పలపల్లి సైదులు, పలువురు జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మసీదులో క్రయవిక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఉస్మానియా మసీదులో నిబంధనలకు వ్యతిరేకంగా షాపుల అమ్మకాలు కొనుగోలు చేసినట్లయితే అటువంటి వారిపై క్రిమినల్ చర్యలు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్ హెచ్చరించారు.శనివారం రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి అజీజ్‌పాషా, ఎస్.కె మన్సూర్ అలీ ఉస్మానియా మసీదులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదో నెంబర్ షాపును రూ.లక్షలకు క్రయవిక్రయాలు జరిగినట్టు వస్తున్న వదంతులు వస్తున్నాయన్నారు.దీనిపై వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఐదో నెంబర్ షాపును తీసుకున్న వారు ప్రస్తుతం నడపలేని పక్షంలో ఉంటే తిరిగి వక్ఫ్‌బోర్డు నిబంధన ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు స్వీకరించి పేద ముస్లిములకు కేటాయిస్తామన్నారు.అనంతరం అజీజ్‌పాషా, మన్సూర్‌అలీ మాట్లాడుతూ మసీదులో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని, త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని,నీటి వసతి కల్పించానలి కోరారు.ఫిల్టర్‌బెడ్‌కు మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్‌సాథిక్, ఎస్‌కె.మజీద్, అక్బర్, జానీపాషా, ఇబ్రహీం,రసూల్, సలావుద్దీన్, ఎండి.బాబా, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జిల్లా కేంద్రంలో మంత్రి పర్యటన

- పనులను త్వరగా పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ జిల్లా కేంద్రంలో త్వరలో ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కే.తారక రామారావు పర్యటన ఉన్నందున అభివృద్ధి పనులు అన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్లు మున్సిపల్ అధికారులకు సూచించారు. శనివారం నల్లగొండ పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులనుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిగూడ జంక్షన్ నుండి గడియారం సెంటర్ వరకు వేసిన రోడ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. హైదరాబాద్ రోడ్‌లో గల వివిధ దుకాణదారులు ఫుట్ పాతుల మీద ఎలాంటివి ఉంచకుండా శుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్ రవీందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, శ్రీనివాస్, హరితహారం సిబ్బంది, సంబంధిత కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో శనివారం మే డే సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి నీలకంఠ రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, నారోజు కొండలు, నారోజు మణికంఠచారి, కాగు వెంకటయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

కనగల్ మండల కేంద్రానికి చెందిన చిన్నాల లింగయ్య అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజుయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబం సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం పెద్దులు, బిక్షం, నర్సింహా, గణేష్, ఏటెల్లి క్రాంతి ,జినుకుంట్ల జయశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని షరతుల్లేకుండా కొనాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి


మాడుగులపల్లి

నవతెలంగాణ-మాడుగులపల్లి

తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని పాములపాడు గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం అకాల వర్షం కురవడం వలన రైతుల ధాన్యం బాగా తడవడంతో రైతులు నష్టపోతున్నారు. కాబట్టి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, అలాగే లారీల రవాణా సరిగ్గా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రోజు ఇక్కడికి నాలుగు లేదా ఐదు లారీలు వస్తె బాగుంటదన్నారు. అలాగే అధికారులు చొరవ తీసుకోని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సభ్యుడు డబ్బికర్ మల్లేశం, వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు పాల్వాయి రామ్‌రెడ్డి, నాగమ్మ, రవీందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రామచంద్ర, శ్రీను తదతరులు పాల్గొన్నారు.

### మచ్చలేని మహా నాయకుడు మాలి
### ద్వితీయ వర్ధంతి సభలో జూలకంటి


వేములపల్లి

వేములపల్లి : మచ్చలేని మహా నాయకుడు మాలి పురుషోత్తం రెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొలక పట్నం గ్రామంలో ఆయన ద్వితీయ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మాలి పురుషోత్తంరెడ్డి పార్టీకి ఎనలేనిసేవలు చేశారన్నారు. ఆయన విద్యార్థి దశ నుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితుడై విద్యార్థి, యువజన సంఘాలకు నాయకత్వం వహించి ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. 1970 నుండి సీపీఐ(ఎం)లో చేరి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారన్నారు. రైతంగం ఎదుర్కొంటున్న విద్యుత్, లిఫ్టులు, మద్దతు ధర, కూలి రేట్లు తదితర సమస్యలపై పోరాటాలు చేసి సాధించారన్నారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ,ఆయన చూపిన మార్గంలో ప్రయాణించాలని అన్నారు . అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బింగ్ మల్లేష్, జిల్లా నాయకులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, రోండి శ్రీనివాస్ ,పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, మంగారెడ్డి, అశోక్ రెడ్డి, పరశురాములు, బిక్షం, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తంరెడ్డి సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

పురుషోత్తంరెడ్డి మరణం సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ఆయన సేవలు మరవలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు మాలి పురుషోత్తంరెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. పురుషోత్తం ధనిక రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ పేద, మధ్యతరగతి రైతాంగ సమస్యలపై, వ్యవసాయ కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై విద్యార్థి యువజన సంఘాలకు నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని చెప్పారు. 1970లో పార్టీ సభ్యుడిగా చేరి నాటి నుంచి చనిపోయే వరకు కూడా కూలి రేట్లు, భూ సమస్యలపై, విద్యుత్తు, సాగర్ ఎడమ కాలువ లిఫ్టులపై అనేక పోరాటాలు చేశారని, రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర వచ్చేవరకు ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేశారని, ఆనాడు ఆయన చేసిన అనేక సేవలను కొనియాడారు. పురుషోత్తంరెడ్డి సల్కునూరు సింగిల్ విండో చైర్మెన్‌గా, వేములపల్లి జెడ్పీటీసీగా ఎన్నికయ్యారని తెలిపారు. 2005లో తూటి దేవేందర్‌రెడ్డిపై అత్యధిక మెజార్టీతో వేములపల్లి ప్రజలు గెలిపించారని చెప్పారు. గెలిపించిన ప్రజలు రుణం తీర్చుకోవడానికి అనేక సమస్యల్ని పరిష్కరించడం కోసం కృషి చేశారని చెప్పారు. మచ్చలేని మార్క్సిస్టు పార్టీ నాయకుడిగా నమ్మిన సిద్ధాంతం కోసం తుద వరకు పాటుపడ్డారని, ఆశయ సాధన కోసం యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హశం, ఎండీ. సలీం, పీ.నర్సిరెడ్డి, దండం పల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కొండ ఎంకన్న, సరోజ, పూల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఆర్‌జేసీ పరీక్ష ప్రశాంతం

- డీఈవో బొల్లారం బిక్షపతి

నవతెలంగాణ-నల్లగొండ

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి సంబంధించి శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీఎస్ఆర్జేసీ సెట్ 2023 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. కేంద్రంలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆయా పరీక్ష కేంద్రాల్లో 7056 మంది అభ్యర్థులకు గాను 5976 మంది హాజరుకాగా 1080 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు డీఈవో బొల్లారం బిక్షపతి తెలిపారు. కోవిడ్ 19 నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వ ఉంచమని 30 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖ డిపార్ట్మెంటల్ అధికారులు, ఐదుగురు రూట్ ఆఫీసర్లను నియమించామని పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై మాయావతి వైఖరి స్పష్టం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

ఈనెల 7న హైదరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ భరోసా సభకు హాజరవుతున్న బీఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ వర్గీకరణపై తన వైఖరి స్పష్టం చేయాలని ఎమ్మార్పీ జిల్లా నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ తెలిపారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీలలో ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంత వాటా ఉండాలనేది కాన్సిరాం సిద్ధాంతమని ఆ సిద్ధాంతానికి బహుజన సమాజ్ పార్టీ కట్టుబడి ఉంటే బెహన్ మాయావతి తక్షణమే ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బొజ్జ దేవయ్య, కత్తుల సన్నీ, మాసారం వెంకన్న, బొజ్జ నాగరాజు, సాయి, కొండల్, పబ్బిళ్ళ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- చట్టాన్ని దూరం చేసే ఆలోచనలు విరమించుకోవాలి
- భవిష్యత్తులో ఆందోళనలు ఉదృతం చేస్తాం
- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారిఐలయ్య



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉపాధిహామీ పనులు చేసిన కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అడిషనల్ పీడీ శైలజకు వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చండూర్ మండలం దోనిపాముల గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తున్న సందర్భంలో చెరువులో జారీ పడి చంద్రమ్మ లక్ష్మమ్మ అనే ఉపాధి కార్మికులు మరణించారని, నేటికీ వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామంలో దెండె మల్లయ్య అనే ఉపాధి కార్మికుడు పనిచేస్తున్న చోట ట్రాక్టర్ కాలుపై పోవడం వలన ప్రమాదం జరిగిందని వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న వేతనాలు సకాలంలో అందకపోవడం వలన కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. యూపీఏ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి నాలుగు శాతం నిధులు కేటాయించిందని, 1.37 శాతం నిధులను కుదించిదని పలితంగా చేసిన పనులకు సకాలంలో వేతనాలు రాని పరిస్థితులు ఎర్పాడ్డాయని అందోళన వ్యక్తం చేశారు. ఉపాది చట్టాన్ని తీసివేసె కుట్రలో బాగంగా రెండు సార్లు హాజరు వేసే విదానం తెచ్చి కార్మికులను చట్టానికి దూరం చేసే దుర్మార్గమైన ఆలోచనను కేంద్ర ప్రభుత్వ విరమించు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం రక్షణకై కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉచిత బీమా సౌకర్యం, ప్రమాదంలో చనిపోయిన కూలీలకు పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో15శాతం నిధులు కేటాయించి 50 సంవత్సరాలు నిండిన కూలీల కు5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ దండంపల్లి సరోజా, చింతపల్లి లూర్దుమారయ్య, గండమల్ల రాములు, మన్నె బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

- ఎస్పీ కే.అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు చర్యలు తీసుకోవాలని ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ కోసం నేషనల్ హైవే, స్టేట్ హైవేల పైన బ్లాక్ స్పాట్స్ వద్ద తీసుకోవలసిన తక్షణ చర్యలు మొదలగు అంశాలపై జిల్లా ఎస్పీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్ ప్రోన్, బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రధాన చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను ఏర్పాటు చేయాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద, కీలకమైన కూడళ్ళ వద్ద లైటింగ్ పెంచాలన్నారు. స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, బ్లింకింగ్ లైట్స్, బోలర్స్ ఏర్పాట్లు, తదితర విషయాలను వివరించారు. వాహనదారులకు ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించి రోడ్డు భద్రత పట్ల చైతన్య పరచాలని తెలిపారు. ప్రమాదాల నివారణ కొరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన నివారణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రినిరెడ్డి, నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు, డీసీఆర్‌బీ రమేష్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

### పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా
### అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి భద్రతా చెక్కు

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఏఆర్ విభాగంలో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ జే.బాలునాయక్ సతీమణి పద్మకి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ.7,74,292 భద్రతా చెక్కును ఎస్పీ కే.అపూర్వరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో మంజు భార్గవి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బ్రాహ్మణ వెల్లంల ఉదయం సముద్రం ప్రాజెక్ట్ పూర్తిచేసుకుని ట్రయల్ రన్ విజయవంతం అయినందుకు మండల పరిధిలోని ఏపీ లింగటం గ్రామంలో శనివారం సీఎం చిత్రపటానికి నార్కట్ పల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పనస వెంకటయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల్ల నర్సింహా, నగేష్, ఆంజనేయులు, కన్నెబాయిన, నర్సింహా, శివ, ఏడుకొండలు, యాదగిరి, బైరెడ్డి శ్యామ్, నర్సిరెడ్డి, గట్టిగుండ్ల నర్సింహా .తరితరులు పాల్గొన్నారు.

# గ్రామాలభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి



నవతెలంగాణ-మాడుగులపల్లి

తెలంగాణలో గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కన్నెకల్ గ్రామపంచాయతీ పరిధిలో సీడీపీ నిధుల ద్వారా పదిలక్షల రూపాయల వ్యయంతో నిర్మించే మట్టి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీ పద్మనాభ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టిన పల్లె పకృతి వనం,డంపింగ్ యార్డ్, వైకుంఠ దామల వల్ల గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పొకల రాజు, స్థానిక సర్పంచ్ సరిత వెంకన్న, ఎంపీటీసీ రజిత నరేందర్, గరకుంట పాలెం సర్పంచ్ విజయ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, ధర్మపురం చింతరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా జడ్పీ కో ఆప్షన్ మోషన్ అలీ, గుర్రంపోడు జడ్పీటిసి గాలి రవికుమార్ గౌడ్, వెనిగడ్ల పి.ఎ.సి.యస్ ఛైర్మన్ కెవి.రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మన్నెం రంజిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయండి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



నవతెలంగాణ-నకిరేకల్

రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు పెట్టాలన్నారు. కాంటాలు చేసిన ధాన్యాన్ని లారీలలోకి లోడ్ చేసి మిల్లర్లకు పంపించాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రసాద్, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు ఉన్నారు.



## రెండున్నర లక్షల వంతెన నిర్మాణానికి 25 లక్షలు

- కట్టిన బ్రిడ్జినే కడుతూ ప్రజాధనం దోపిడి
- మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టంలోని 38, 36వ వార్డు ఎరకల బజారు నాలాపై 2012లో మున్సిపల్ నిధులతో వంతెన ప్రారంభించి 80 శాతం పనులు పూర్తి చేశారు. కాగా ఆ వంతెనపై ఇప్పుడు బ్రిడ్జి నిర్మించడానికి రూ.25 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. వార్డు ప్రజల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోడిరెక్క శౌరి, కోడిరెక్క ఇంద్రకుమార్ ఆరోపణల మేరకు కాంగ్రెస్ కౌన్సిలర్లు, నేతలతో కలిసి శనివారం ఆయన బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు మూడు లక్షలతో వంతెన పూర్తయ్యే అవకాశం ఉండగా గతంలో చేసిన పనులకు సైతం ఎస్టిమేట్ వేసి వంతెన నిర్మాణ వ్యయాన్ని భారీగా పెంచి ప్రజాధనాన్ని కాంట్రాక్టుల పేరా దోచుకునేందుకు అధికార నేతలు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. 38వ వార్డు కాంగ్రెస్ నాయకులు వంతెన నిర్మాణ వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద దరఖాస్తు చేసినప్పటికీ స్పందించకపోగా తక్షణమే 8 రోజుల్లో వంతెన పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ని మున్సిపల్ కమిషనర్ ఆదేశించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులోనే ఇలాంటి కార్యక్రమాలు సాగడం దురదృష్టకరమన్నారు. మొత్తం వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపి వంతెన నిర్మాణం తగ్గించి పూర్తి చేసే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, నాగు నాయక్ కౌన్సిలర్లు జానీ పాష, గుంజ శ్రీను, లావురి రవినాయక్, మౌయిజ్, బ్లాక్ కాంగ్రెస్ తమ్మడబోయిన అర్జున్, పొలగాని వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన డీఈని సస్పెండ్ చేయాలి

- ఐక్య దళిత గిరిజన బీసీ సంఘాలు డిమాండ్
- బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు ధర్నా



నవతెలంగాణ-నల్లగొండ

పనిచేసిన జీతం అడిగిన దళిత కుటుంబం బొప్పని యాదగిరి అలివేలును కులం పేరుతో దూషించి దాడి చేసి కొట్టిన డీఈ మనోహర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఐక్య దళిత గిరిజన బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చి అనంతరం ఎన్జీ కాలేజీ ముందు ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. డీఈ మనోహర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు శాఖా పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, బాధితులకు ఇవ్వాల్సిన జీతం వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చినప్పటికీ నాన్చుడు దోరానే మానుకోవాలని అన్నారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నదని కులం పేరుతో దూషించారని, దరఖాస్తు ఇచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసి ఉండగా చేయకపోవడం అన్యాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయని యెడల పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయనున్నట్లు తెలిపారు. బాధితులకు జీతాలు ఇవ్వకుండా నానుస్తున్న ఎస్ఎల్బీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్, జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన గౌడ్, సీనియర్ దళిత నాయకుడు ఒంటె పాక యాదగిరి, దళిత నాయకులు తెలగమల్ల యాదగిరి, అద్దంకి రవీందర్, రేఖల సైదులు ,బోగారి రామకృష్ణ, కొండ వెంకన్న, మేడి నరసింహ, బొల్లు రవీందర్, పోలే సత్యనారాయణ, మాసారపు వెంకన్న, బొజ్జ నాగరాజు, బాధితులు బొప్పని యాదగిరి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయండి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీరారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 8న హైదరాబాదులోని సరూర్నగర్‌లో జరిగే నిరుద్యోగ సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పరిశీలకులు కుందూరు రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రాజీవ్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని, ఎంతోమంది నిరుద్యోగులు, ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకొని ప్రిపేర్ అవుతున్నారని పోటీ పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగులు యువకులు మనోవేదన గురవుతున్నారని వాపోయారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వంపై పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, అందులో భాగంగా ఈనెల 8న నిరుద్యోగుల సంఘర్షణ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో నిరుద్యోగుల డిక్లరేషన్ రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ ప్రకటిస్తారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో నుండి 3000 మంది నిరుద్యోగ యువకులు తగ్గకుండా అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పారు. నల్లగొండలో జరిగిన నిరుద్యోగుల నిరసన దీక్షకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు యువకులు హాజరై విజయవంతం చేశారని అదే స్ఫూర్తితో హైదరాబాదులో జరిగే సంఘర్షణ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాంతరెడ్డి, బసవయ్య, ఎంఏ. సలీం, ఆరిఫ్, మెరుగు శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. గౌస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, బాల షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

నకరేకల్ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. సంఘం నూతన అధ్యక్షులుగా చింతోజు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంధసిరి రామకృష్ణ, కోశాధికారిగా కన్నెకంటి నరేంద్రచారి ఉపాధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బహురోజు సంతోష్, మెరుసు సుధాకర్, పవార్ ప్రదీప్, రాంపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ స్వర్ణకార సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలను అందిస్తామన్నారు. స్వర్ణకార సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసామని, త్వరలో పనులు మొదలు పెడతామన్నారు.

## హజ్ యాత్రికులు తమ సమయాన్ని ప్రార్థనలలో గడపాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

హజ్ యాత్రికులు తమ సమయాన్ని ప్రార్థనలలోనే గడపాలని ముఫ్తీ మజ్హరుద్దీన్ ఖాస్మీ కోరారు. శనివారం స్థానిక మస్జిద్ అరాఫత్ లో స్థానిక హజ్ సొసైటి ఆధ్వర్యంలో 2023-హజ్ యాత్రికులకు తొలివిడత శిక్షణ కార్యక్రమంలో హజ్ విహారధ యాత్ర కాదన్న విషయాన్ని గమనంలోకి తీసుకుని విలువైన సమయాన్ని నమాజులలో, అల్లాహ్ స్మరణలో నిబద్ధతతో గడపాలని కోరారు. ఇస్లాం పునాదులలో ఒకటైన హజ్ ఆర్థిక స్తోమత కలిగిన వారు తప్పనిసరిగా హజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మౌలానా మగ్దూం, మౌలానా ముహమ్మద్ వలీయుల్లా, ముఫ్తీ మహమ్మద్ ఇమ్రాన్, సొసైటి కార్యదర్శి అర్షద్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లం, అయ్యూబ్ ఖాన్, ఎండి.రఫిలు పాల్గొన్నారు.



## కంఠమహేశ్వర స్వామి కల్యాణమహోత్సవం

**నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్**

మండలంలోని మక్తా కొత్తగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవిల కల్యాణమహోత్సవం శుక్రవారం ప్రారంభమయ్యాయి.శుక్రవారం రాత్రి కంఠమహేశ్వర స్వామి గుడి వద్దకు జలబిందెలతో వెళ్లి విగ్రహాలకు అభిషేకం చేశారు.శనివారం బోనాలను కంఠమహేశ్వర స్వామికి సమర్పించి రాత్రి కంఠ మహేశ్వరస్వామి సురమాంబ దేవిలకల్యాణం జరపనున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దగౌడ్ కాసాని హన్మంతుగౌడ్, సొసైటీ అధ్యక్షులు కాసాని సత్తయ్య చామకురి ఉప్పలయ్య, వంగాల లింగయ్య, రామ్మూర్తి,మట్టపల్లి లింగయ్య, చామకూరి మల్లయ్య, నందరపు పిచ్చయ్య, సోమగాని కంట్లం, శ్రీను, లింగాల సైదులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నికలు

**నాగారం :**మండల పరిధిలోని వర్ధమానుకోట,శాంతినగర్ గ్రామాలలో బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నికలను పార్టీ మండల నాయకులు ఈరెటి అంజి. చిల్లర చంద్రమౌళి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో బీఆర్ఎస్ బలోపేతానికి బూత్ కమిటీ ఎన్నికల నిర్వాహకులు కృషి చేయాలన్నారు.గ్రామంలోని ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున ఎన్నికల నిర్వాహకులు ఉంటారన్నారు.సమర్థవంతంగా పని చేసిన వారికి పార్టీలో తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఈదుల కిరణ్ కుమార్, కురం వెంకన్న, కేశగాని అంజయ్య, బోయిని లింగమల్లు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మహాలక్ష్మీ యాగం

**నవతెలంగాణ-మఠంపల్లి**

మట్టపల్లి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ ఉత్సవాల్లో భాగంగా శనివారం మహాలక్ష్మీ యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం స్వామివారిని కృష్ణానదిలో హంస వాహనోత్సవం జరిపారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు చెన్నూరు విజయకుమార్, చెన్నూరు మట్టపల్లి రావు, కుమ్మరి కుంట్ల వెంకట నారాయణ,గుండా బ్రహ్మారెడ్డి, వేదపండితులు,అర్చకులు బుర్ర వాసుదేవా చార్యులు,తూమాటి రామాచార్యులు, శ్రీనివాసచార్యులు, బ్రహ్మాచార్యులు, పద్మనాభచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, బద్రీనారాయనాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు వేసవి శిక్షణను వినియోగించుకోవాలి

**నవతెలంగాణ-అర్వపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణను వినియోగించుకోవాలని కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారిపెద్దిశ్రీనివాస్‌గౌడ్ కోరారు.శనివారం మండలపరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ ఉచిత క్రీడాశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలలో శిక్షణ పొంది రాణించాలని కోరారు. జిల్లాకు మంజూరైన పది ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో తిమ్మాపురం పాఠశాలకు కూడా మంజూరు కావడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్లు తండా లింగమూర్తి, బూరుగులరాంబాబు,అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లాకార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, తిమ్మాపురం పాఠశాల పీఈటీ సైదులు, ఉపాధ్యాయుడు వర్దెల్లి కృష్ణ, పీఈటీలు కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 'కేటీఆర్ మామా.. మా అమ్మకేది ఉద్యోగ దీమా'

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

కేటీఆర్ మామా..మా అమ్మకేది ఉద్యోగదీమా అని రాసి ఉన్న ప్లకార్డులతో శనివారం మండలంలోని నాగులపహడ్ జెపిఎస్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షురాలు దివ్యభారతి తమ పిల్లలతో కలిసి కూర్చుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు.శనివారం తమను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ జేపీఎస్‌లు మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శనివారమూ కొనసాగింది. ఆ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ కార్యదర్శి సతీష్, సభ్యులు సోమయ్య, లావణ్య, సంజయ్, విజయ్, శ్రవణ్ చంద్రశేఖర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం వాసికి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్

**నవతెలంగాణ-కోదాడరూరల్**

మండల పరిధిలోని యర్రవరం గ్రామానికి చెందిన ఎస్‌కె హసన్ జాని ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ సాధించినట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులో అలగప్ప యూనివర్సిటీలో పీహెచ్డీ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి టాప్ 10 వర్యాంకు సాధించానని పేర్కొన్నారు. డాక్టర్ సి.వైరవ సుందరం ప్రొఫెసర్ అలగప్ప యూనివర్సిటీ వారి కింద నాలుగేండ్లు ఎఫెక్ట్ ఆఫ్ ఏరోబిక్ సర్క్యూ ట్రైనింగ్ అండ్ సస్పెన్షన్ ట్రైనింగ్ సెలెక్టెడ్ పర్ఫామెన్స్ పారామీటర్ ఆఫ్ సీనియర్ అథ్లెట్ టాపిక్ మీద పరిశోధన చేసి డాక్టరేట్ పొందినట్టు పేర్కొన్నారు.తనకు పీహెచ్‌డీ డిగ్రీ రావడం సంతోషకంగా ఉందన్నారు.నా పరిశోధనకు సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.నా తల్లిదండ్రులు షేక్‌మౌలాలి ఎంతో కష్టపడి చదివించి నన్ను ఈ స్థాయికి తీసుకురావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పట్టణానికి చెందిన మూడో వార్డు నివాసి అల్లం కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. కాగా మృతుని కుటుంబాన్ని శనివారం మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ సందర్శించారు.ఆర్థికసాయంగా రూ.10 వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్ అందరితో కలివిడిగా ఉండేవాడని, ఆయన మృతి కుటుంబానికి తీరని లోటన్నారు.మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కడియాల రామకృష్ణ,మట్టపల్లి ఆలయ కమిటీ సభ్యులు కీసరవెంకటొరెడ్డి, బీఆర్‌టీయూ ప్రధానకార్యదర్శి సీహెచ్.నాగశేఖర్, రాజు, బెల్లంకొండనాగేశ్వర్, మధు, ఎస్.కె అబ్రహం, తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్లలో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ వెంకట్రావు

**నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్**

ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో లారీలు అందుబాటులో లేనప్పుడు ట్రాక్టర్లతో లోకల్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.శనివారం ఆత్మకూరుఎస్ మండలకేంద్రంలోని పీఏసీఎస్, దాచారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని పొలాల వద్దనే ఆరబెట్టుకుని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.వర్షాలకు దాన్యం కొంత తేమ పెరగడంతో ఆరబెట్టిన తర్వాత వెంటనే కాంటాలు వేసి మిల్లుల కు తరలించాలని సూచించారు.మ్యాశ్చర్ వచ్చి కాంటాలైనప్పటికీ లారీలు సరిగా రావడం లేదని రైతులు, కేంద్ర నిర్వాహకులు కలెక్టర్‌కు తెలిపారు.వెంటనే లారీ, కాంట్రాక్టర్స్, ఆర్డీఓతో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు.కొనుగోలుకేంద్రాలకు లారీలను సకాలంలో పంపించి ధాన్యం తరలించాలన్నారు.లారీలు అందుబాటులో లేని కొనుగోలు కేంద్రం రైతులు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం ఏరియాలో ధాన్యాన్ని కుండలు, మానుకలు, తవ్వల పేరుతో కొలుస్తారని గుర్తు చేశారు.ఇక్కడ ఆ విధానం ఉన్నదా... కనుమరుగైందా అంటూ రైతులతో కాసేపు ముచ్చటించారు.దశాబ్ద కాలం వరకు గ్రామీణ ప్రాంతాల్లో మానుకలు, తవ్వలు, సోలలు, గిద్దెలు లాంటి కొలమానికలు ఉండేవని ప్రస్తుతానికి అక్కడక్కడ కుండలతో వేరుశనగ, పెసల్లు, కందులు కొలుస్తుంటారని రైతులు కలెక్టర్‌కు వివరించారు.వ్యవసాయం, పంటపొలాల పరిస్థితులపై రైతులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు.ఆయన వెంట తహసీల్దార్ పుష్ప, ఏఓ దివ్య, ఆర్ఐలు అంజయ్య, రమేష్, ఏపీఎం మంజుల, సీఈఓ లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, మల్లికార్జున్,రాము, అబ్బగాని భిక్షం, రైతులు ఉన్నారు.



# సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమస్యలపై సీఐటీయూ పోరాటం



**నవతెలంగాణ-చింతలపాలెం**

సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమస్యలపై సీఐటీయూ అలుపెరగని పోరాటాలు చేస్తోందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు.మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో జువారి సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ కార్మికుల సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ కార్మికుల సంఘం కన్వీనర్ వట్టెపు సైదులు మాట్లాడారు.సిమెంట్ పరిశ్రమలో కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సిమెంట్ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో మేనేజ్మెంట్ విఫలమైందన్నారు.నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమల్లో కార్మికులు వేలాది మంది పనిచేస్తున్న కాంట్రాక్టర్ కనీస వేతనం అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సీఐటీయూ సిమెంటు క్లస్టర్ పరిశ్రమ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రానున్న కాలంలో కార్మిక సమస్యలపై పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గౌరవ అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వట్టెపు సైదులు, గౌరవ సలహాదారులు అన్నపురెడ్డి సీతారాంరెడ్డి, కమల్, బాబు, వెంకయ్య, అధ్యక్షులు ఎర్రపాటి రవి, ఉపాధ్యక్షులు శౌరి, ప్రధాన కార్యదర్శి నేరెడ్ల శీను, సహాయ కార్యదర్శి ఉప్పల భాగ్యరాజు, కోశాధికారి గురవయ్య, వెంకయ్య కమిటీ సభ్యులు వెంకమ్మ, గిరి, బి.యాకోబ్, యూ.రవి, టి.వీరయ్య, కె.నర్సింహారావు, కె.శ్రీను, చారి, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్టరాజు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా లెక్కల్లో బీసీ (ఓబీసీ) కులాలను లెక్కించాలన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తవుతున్నా బీసీ (ఓబీసీ) కులాలను లెక్కింపు చేపట్టకపోవడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై ఉన్న వివక్షే కారణమన్నారు.బీసీలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు లేకపోవడంతో విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో 75 ఏండ్ల నుంచి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ పిళ్లై యాదవ్,రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకట్,యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాలి సందీప్‌నాయుడు, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాస శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కంటి, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ కేశవరపు నవీన్, బీసీ నాయకులు దొనకొండ నరేష్, సతీష్,తోట లింగరాజు, గోపాల్దాస్ నవదీప్,రవి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యకు అధిక ప్రాధాన్యత

- సమ్మర్ క్యాంప్ నిర్వహణపై అభినందనలు
- కలెక్టర్ వెంకట్రావు

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**



విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం జిల్లాకేంద్రంలోని ఇమాంపేట గురుకులంలో ఏప్రిల్ 22 నుండి మే 6 వరకు కొనసాగుతున్న సమ్మర్ స్పార్కిల్స్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యార్థుల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు.సమ్మర్ క్యాంపులలో చదువుతో పాటు పలు అంశాల్లో విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.గురుకులాల్లో పిల్లలు చేరేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారన్నారు.గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9' కళాశాలలను ఎంపిక చేసి ఇచ్చిన శిక్షణ శిబిరం వలన విద్యార్థులలో అన్ని రంగాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి రోనాల్డ్ రోస్ కొనియాడారు.సూర్యాపేటలో త్వరలో ప్రారంభమయ్యే నూతన కలెక్టరేట్ భవనాన్ని విద్యార్థులు అందరూ సందర్శించి అక్కడ జరిగే పాలనా సంబంధిత విషయాలను అలాగే ప్రజా వాణి కార్యక్రమాలను విద్యార్థులు పరిశీలించాలని ప్రోత్సహించారు.వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న తల్లిదండ్రులకు శిబిరం గురించి అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థులను శిబిరానికి పంపినందుకు విద్యార్థుల తల్లిదండ్రులను కలెక్టర్ అభినందించారు.ముందుగా ఈ శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న పలు అంశాలను కలెక్టర్‌కు వివరించారు.వారు రూపొందించిన చార్ట్స్ కలెక్టర్‌కు చూపించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సాంఘికసంక్షేమ కళాశాలల సమన్వయకర్త అరుణకుమారి, సూర్యాపేట బాలికల కళాశాల ప్రిన్సిపాల్ బి.ఝాన్సీరాణి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మోసాన్ని ఇంటింటికి ప్రచారం చేయాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

తెలంగాణ అమరుల త్యాగాలను ఉద్యమ ఆకాంక్షలకు వెన్నుపోటు పొడిచి ఆస్తుల సంపాదనకు అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఆస్తుల సంపాదనకు తెగబడ్డ టీఆర్ఎస్ ఉరఫ్ బీఆర్ఎస్ నాయకుల మోసాన్ని ఇంటింటికీ ప్రచారాం చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పిలుపునిచ్చారు. శనివారం జూన్ నాల్గవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర పార్టీ ప్లీనరీ విజయవంతం కోసం సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా జనసమితి ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థి వీరకిశోరాల త్యాగాల రక్షణ కవచంతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తన అక్రమ ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించుకోవడం కోసం అధికారాన్ని వినియోగించుకున్నారని ఆరోపించారు. కేవలం తన ఆర్థిక ప్రయోజనాల కొరకే ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో అడ్డగోలుగా డబ్బులు సంపాదించారన్నారు. తెలంగాణ వనరులను సీమాంధ్ర కాంట్రాక్టర్లకు కార్పొరేట్ శక్తులకు చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి, కృష్ణా జిల్లాలను అటు ఆంధ్ర ఇటు మహారాష్ట్రకు అప్పగిస్తూ తన రాజకీయపడ్డ కోసం బీఆర్ఎస్ పేరుతో దేశం మీద పడ్డాడని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, మారబోయిన శ్రీధర్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాంద్ర మల్లయ్య,దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరి జిల్లా శ్రీను, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, కిరణ్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మాలపల్లి శ్రీనివాస్,మహిళా జన సమితి జిల్లా కన్వీనర్ లక్ష్మి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్,బామరీశ్వర్‌సింగ్, పట్టణ అధ్యక్షులు బంధన్‌నాయక్,జిల్లా నాయకులు బొడ్డు శంకర్, బాలకృష్ణారెడ్డి,యాకుబ్‌రెడ్డి, హరీష్, నెమ్మాది చిన్నభిక్షం,తదితరులు పాల్గొన్నారు.



**తుంగతుర్తి:** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే భరోసా సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ దాసరి శ్రీను పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకుపల్లి లక్ష్మణ్, కోటి తదితరులు పాల్గొన్నారు.



## గాంధీపార్క్ ఆధునీకరణ పనుల పరిశీలన

**నవతెలంగాణ-కోదాడరూరల్**

మున్సిపాలిటీపరిధిలోని గాంధీపార్క్ ఆధునీకరణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడ చేపట్టిన ఆధునీకరణ పనులు వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చివరి దశకు చేరిన వివిధ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గాంధీ పార్క్ స్థలాన్ని మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేక పార్కుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నాఉ.ఈ పార్కులో చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆటవస్తువులు, వృద్దులు కాసేపు కూర్చుని సేదతీరేలా బల్లాలు ఏర్పాటు చేశామన్నారు.చుట్టూరా వాకింగ్‌ట్రాక్, ఆహ్లాదాన్నిచ్చే మొక్కలు, పచ్చని గార్డెనింగ్‌తో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతునట్లు తెలిపారు. త్వరలోనేపార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టిరాజు,డీఈ పిచ్చయ్య, శేఖర్, దొంగరిబాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

**నవతెలంగాణ-చివ్వెంల**

అన్నదానం మహాదానం అని నిహారిక అఖిల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పిట్టల ఉమామహేశ్వరి అన్నారు.శనివారం మండలపరిధిలోని దురాజ్‌పల్లి ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో పిట్టల ఉమామహేశ్వరి సైదులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మానసిక వికలాంగులతో అన్నదానం చేసి. కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మారిపెద్ది వీరయ్య, లక్ష్మి, అఖిల్, కవిత, నిహారిక, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి పనులను పూర్తి చేయాలి

**నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్**

మనఊరు-మన బడి పథకం కింద మంజూరైన పనులు వెంటనే పూర్తి చేయాలని మండల విద్యాధికారి ధారాసింగ్ తెలిపారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.పాఠశాలలు పునర్‌ప్రారంభమయ్యే లోపు అన్ని పనులు పూర్తి చేసి విద్యార్థులకు అన్ని వసతులను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.అధిక శాతం పాఠశాలలో ఎన్ఆర్ ఈజీఎస్ పనులు మరుగుదొడ్లు, ప్రహరీ లు, వంటగదుల పనులు మందకోడిగా జరుగు తున్నా యన్నారు.వాటిని సర్పంచుల సహాయంతో వెంటనే పూర్తి చేయాలన్నారు.ఆత్మకూర్ జెడ్పీహెచ్ఎస్, పీఎస్ పాఠశాలల పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, పంచాయతీరాజ్ ఏఈ బాబురావు, హెచ్ఎంలు శంకర్‌నాయక్,వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ ఫోరం మండల అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, ఎస్ఎంసీ చైర్మెన్లు పాల్గొన్నారు.



## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి

- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య

**నవతెలంగాణ-కోదాడరూరల్**

అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో పెండింగ్‌లో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని బదిలీపై అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులైన కె.భవ్య తెలిపారు.అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోదాడ అడిషనల్ జడ్జిగా తన పరిధిలోని కేసులను త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. న్యాయవాదులు, సిబ్బంది సహకారం తో విధులను నిర్వర్తించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాసనాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, కోశాధికారి జానిపాషా, క్రీడా కార్యదర్శి అర్వపల్లి పవన్, కార్యవర్గ సభ్యులు దొడ్డ శ్రీధర్, నాగరాజు, చలం, హేమలత, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.





ప్రకృతి వైపరీత్యాలకు ప్రభుత్వ లక్ష్యం తోడైంది.మోగి పురుగు,వేరుకుల్లు,ఊస తిరుగుడు వంటి చీడపీడల వల్ల వ్యయ ప్రయాసలు భరించిన రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు.సమాజానికి పట్టెడన్నం పెట్టే రైతన్న పుట్టెడు దుఃఖంతో ఏడుస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. పండించిన ధాన్యపు రాసులు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసి నెల గడుస్తున్న తూకానికి నోచుకోని దుస్థితి నెలకొంది. అకాల వర్షాలు,హమాలీల కొరత,ఆరని ధాన్యం తో రైతన్న సతమతమవుతున్నాడు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొంటాం..తేమశాతం 20 ఉన్న తీసుకుంటాం..అంటూ ప్రభుత్వం చేసే ప్రకటనలు అమలుకు నోచుకోవడం లేదు.క్షేత్రస్థాయిలో తేమ శాతం16.17 ఉన్న ధాన్యాన్ని మాత్రమే తూకం వేస్తున్న పరిస్థితి నెలకొంది.

# రైతుల ఇబ్బందులు పట్టవా!

**కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతున్న రైతులు**
**పట్టించుకోని పాలకులు**

**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**

మండలంలో యాసంగి సీజన్లో 10,975.97 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. వరి ధాన్యాన్ని సేకరించేందుకు యాసిన్ సీజన్లో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో నారాయణపురం,గుజ్జ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా నారాయణపురం సంఘ పరిధిలో5,గుజ్జా సంఘ పరిధిలో 3 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకున్నారు.ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా గల 1720 మంది రైతులకు చెందిన 1లక్ష50 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించారు. ఈ యేడు యాశంగి సీజన్లో 2లక్షల క్వింటాళ్లకు పైగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అంటున్నారు. నారాయణపురం ఏసిఎస్ పరిధిలో గత ఖరీఫ్ సీజన్ లో13 వందల మంది రైతులకు చెందిన 71,480 క్వింటాళ్ల ధాన్యానికి రూ. 14,72,48,220లు అందజేశారు.యాసంగి వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా వాతావరణం అనుకూలించకపోవడంతో మండలంలో 50 శాతం కోతలు పూర్తికాని దుస్థితి నెలకొంది. నెల రోజుల్లో 20 వేల క్వింటాళ్ల ధాన్యం తూకం వేసినప్పటికీ 50 వేల క్వింటాళ్ల ధాన్యం మ్యాచర్ రాక తేమ ఆరక కల్లాలోనే నిల్వ ఉండిపోయింది. ధాన్యం కుప్పలపై సరైన పట్టాలు లేక పోవడంతో వర్షాలకు తడిసి మొలకెత్తుతున్న దుస్థితి నెలకొంది.గుజ్జ పీఏసీఎస్ పరిధిలో సర్వేలు పుట్టపాక చిల్లాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ హమాలీల కొరత వల్ల పుట్టపాక,చిల్లాపురం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని పరిస్థితి నెలకొంది. గత ఖరీఫ్ సీజన్లో 272 మంది రైతులకు చెందిన 13,332 చింతల వారి ధాన్యం కొనుగోలు చేసి రూ.2,74,63,920లు రైతులకు అందజేశారు.ఈ ఆసంగి సీజన్లో 70 వేల క్వింటాళ్ల ధాన్యం వచ్చే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అంటున్నారు.

**ప్రతిరోజు రెండు లారీలను తూకం వేస్తున్నాం**
**నారాయణపురం పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి**



మా సహకార సంఘ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజు రెండు లారీల ధాన్యం తూకం వేస్తున్నాం. తడిసిన ధాన్యం కొనాలనే ఆదేశం ప్రభుత్వం నుంచి మిల్లర్లకు గాని కొనుగోలు కేంద్రాలకు గాని అందలేదు. తడిసిన ధాన్యం అంటే రంగు మారిన ధాన్యమే తప్ప తేమ ఉన్న ధాన్యం కాదు. ఇది రైతులు గమనించాలి. మిల్లర్ల నుంచి ఎట్లాంటి ఇబ్బందులు లేవు. వాతావరణంఅనుకూలించడం లేదు. రైతుల ధాన్యం కుప్పలు ఎండబెట్టడం తాలు తూర్పార పట్టడం వంటి సమస్యలు రైతులను వేధిస్తున్న మాట వాస్తవం.

**తేమ శాతం 20 ఉన్నా దిగుమతి చేసుకోవాలి**
**గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దొడ యాదిరెడ్డి**



వాతావరణ పరిస్థితుల వల్ల రైతుల ధాన్యం కల్లాలలో ఎండడం లేదు. తేమ శాతం 20 ఉన్నా మిల్లర్లు వరి ధాన్యం దిగుమతి చేసుకోవాలి. హమాలీ ధరల ఒప్పందం అన్ని ప్రాంతాల్లో ఒకే రకంగా ఉండేటట్లు చూడాలి .గుజ్జ సహకార సంఘ పరిధిలో సేకరించిన ధాన్యాన్ని చౌటుప్పల్‌లోని మల్లికార్జున రైస్ మిల్లుకు దిగుమతి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. పోచంపల్లికి పంపించడం వల్ల లారీ యజమానులు ముందుకు రావడం లేదు.

## ఆత్మహత్యల్లేని తెలంగాణే కాంగ్రెస్ లక్ష్యం

- ఇందిరమ్మ రాజ్యంలో చేనేతరంగానికి పెద్దపీట
- చేనేత సమస్యలపై దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి భట్టి మద్దతు



**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

ఆత్మహత్యలు లేనటువంటి చేనేత కార్మికుల జీవితాలను చూడటమే కాంగ్రెస్ లక్ష్యంగా రానున్న ఇందిరమ్మ రాజ్యంలో చేనేత రంగానికి పెద్ద పీట వేస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. పురపాలక కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చేనేత సహకార సొసైటీ కార్యాలయం ఎదురుగా చేనేత సమస్యలపై దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా శనివారం సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత ఎక్కువగా ప్రోత్సహించడానికి ఇవ్వాల్సిన సబ్సిడీ రాయితీలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జియో విధానం తీసుకువచ్చి అనేక కొర్రీలు పెట్టడం దుర్మార్గమని జియో టాకింగ్ పేరుతో రాష్ట్రంలో కేవలం 17 లక్షల మంది చేనేత కార్మికులు మాత్రమే ఉన్నారని తక్కువ చూపించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. చేనేత నూలుపై కేంద్ర ప్రభుత్వం విధించే జీఎస్టీ18శాతం రాష్ట్ర ప్రభుత్వ విధించే నాలుగు శాతం పన్నులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



**పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం**

మండలకేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం బట్టి విక్రమార్క తెలిపారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు.

**పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పోచంపల్లిలో 51వ రోజు కొనసాగింది**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేనేత సమస్యలపై చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి వారి పోరాటానికి మద్దతు ప్రకటించారు. ఆ తర్వాత చేనేత కార్మికుడు వేముల శ్యామ్ ఇంటికి వెళ్లిచీరలను నేయడం కోసం చేనేత కార్మికులు పడుతున్న శ్రమ, చేనేత మగ్గాలు, చీరలు వేసే విధానాన్ని ప్రత్యక్షంగా నేస్తు పరిశీలించారు.ఆ తర్వాత శ్యామ్ ఇంట్లో మూడు చీరలను ప్రియాంక గాంధీ కి బహుకరణ చేయడానికి ఖరీదు చేశారు. ఆ తర్వాత సూరపల్లి రాము నేత కార్మికుడు పాదయాత్రకు ఎదురుగా వచ్చి తాను నేస్తున్న ఇక్కత్ చీరలను చూడాలని భట్టి విక్రమార్కను ఆయన ఇంట్లోకి తీసుకువెళ్లి చూపించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మండల అధ్యక్షులు పాక మల్లేశంనాయకులు తడాకా వెంకటేశం .మరి నరసింహారెడ్డి. భారత లవ్ కుమార్ , ,తదితరులు పాల్గొన్నారు.



## 7న కార్మిక గర్జన బహిరంగసభను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

**నవతెలంగాణ -బొమ్మలరామారం**

ఈ నెల7న భువనగిరిలో జరిగే కార్మిక గర్జన బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.మండల కేంద్రంలో కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం నేడు కార్మిక చట్టాలను కాలరాస్తోందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగుకోడ్‌లుగా విభజించి పనిగంటలు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ర్యకలశ్రీశైలం, సిద్ధంకి యాదగిరి ,గ్యార బాబు, అధ్యక్షులు సాయిలు,నరసమ్మ ,పోచమ్మ, మైసమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి యువకుడు మృతి

**నవతెలంగాణ -తుర్కపల్లి**

ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన శివరాత్రి ప్రభాకర్ హైదరాబాదులో కూలి పని చేస్తూ జీవనం సాగించేవాడు. రెండు రోజుల క్రితం గ్రామానికి కుటుంబం సమేతంగా వచ్చారు. శనివారం ఉదయం అతని రెండవ కుమారుడైన శివరాత్రి నరేష్ (20)స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళాడు. అక్కడ ఈత రాకపోవడంతో బావిలో మునిగి చనిపోయాడు .ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీస్ వారికి సమాచారం అందించడంతో గ్రామస్తులు, పోలీసులు సహాయం చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు. సంఘటనా స్థలానికి సీఐ సురేందర్ రెడ్డి కూడా హాజరయ్యారు. నరేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వర్షానికి దెబ్బతిన్న వరి పంటను ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**నవతెలంగాణ- ఆలేరుటౌన్**

వర్షానికి దెబ్బతిన్న వారి పంటను, ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సుంచు యాకోబు , ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య మండల కేంద్రంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. తడిసిన వరి పంటను మార్కెట్ , ఐకేపీ సెంటర్లలో కొనుగోలు చేయాలనిఈ నెల 8న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలి

- ఏడీఏ వెంకటేశ్వరరావు

**నవతెలంగాణ -ఆలేరురూరల్**



నిత్యం వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని తడవకుండా రైతులు జాగ్రత్త పడాలని అందుకు టార్పాలిన్లు కప్పుకోవాలని ఏడీఏ వెంకటేశ్వరరావు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని కొలనుపాక ,పటేల్ గూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఎన్ని గన్ని బ్యాగులు ఉన్నాయి రైతులకు సరిపడాల ఉన్నాయా లేవా అని ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు .ధాన్యం ఎంత కాంటయింది రికార్డులను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకర్ ,పిఏసిఎస్ డైరెక్టర్ గవ్వల నరసింహులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష

**నవతెలంగాణ -భువనగిరి రూరల్**



యాసంగి ధాన్యం కొనుగోళ్ల తీరుపై శనివారం కలెక్టరేట్‌లో జిల్లా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని , ధాన్యం దిగుమతిలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా తగు మౌలిక సదుపాయాలు కల్పించాలని కొనుగొలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం తడిసిన రైతులు అధైర్య పడొద్దని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు ధాన్యమును ఆరబెట్టి , తూర్పార బట్టి తీసుకు వచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు . తూకం వేసిన వడ్లను వెంటనే కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. మిల్లర్లు కూడా కొర్రీలు పెట్టకుండా , తరుగు తీయకుండా , జాప్యం లేకుండా దిగుమతి చేసుకొని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపీ కృష్ణ , డి ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి తో సమావేశమయ్యి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సీజన్ సజావుగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

**నవతెలంగాణ-చౌటుప్పల్**



ఈ నెల 8న టీపీసీసీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీకి ఎఐసీసీ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతారని, కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జీ పాల్వాయి స్రవంతి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి పున్న కైలాస్‌నేత పిలుపునిచ్చారు. శనివారం పట్టణకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు బోయ రామచంద్రం, మల్కాపురం నర్సింహా, చామకూర రాజయ్య, చెరుకు లింగస్వామిగౌడ్, ఆవుల యేసుదాసు, దయాకర్‌రెడ్డి, తొర్పునూరి శ్రీకాంత్‌గౌడ్, వర్కాల రాము, ఊదరి శ్యామ్, లింగస్వామి, పార శ్యామ్, ఎమ్‌డి.వసీమ్ పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

**నవతెలంగాణ -రాజాపేట**

మండలంలోని సోమరం గ్రామంలో కల్లు గీత కార్మికులకు ఐదు లక్షల ప్రమాద బీమాను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిల చిత్రపటానికి గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మ కంటి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి సిద్ధిరాజు గౌడ్, బూడిద బాలరాజు గౌడ్, బొమ్మ కంటి జంపయ్య గౌడ్ , జెల్ల భూపాల్ గౌడ్, జెల్ల విజయ్ గౌడ్, బూడిద యాదగిరి గౌడ్, బొమ్మ కంటి రాజు,మార్క నరసింహులు గౌడ్,బుడిగే మల్లమ్మమార్కా బాలరాజ్, మార్క శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

**నవతెలంగాణ-చౌటుప్పల్**

క్రీడలు కార్మికులకు మానసిక ప్రశాంతతోపాటు శరీర ధృఢత్వాన్ని అందిస్తాయని, మేడే వారోత్సవాల సందర్భంగా సీఐటీయు ఆధ్వర్యంలో కార్మికులకు క్రీడలు నిర్వహించడం అభినందనీయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తెలిపారు. మేడే వారోత్సవాల సందర్భంగా ఆలిండియా రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయు) ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రామంలో కార్మికులకు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లేశం పాల్గొని జెండా ఊపి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 137 సంవత్సరాల క్రితం పోరాడి కార్మికులు 8 గంటల పనిని సాధించారని, నాటి కార్మికుల వీరోచిత పోరాటానికి గుర్తుగా అమరవీరుల త్యాగాల బాటలో మేడే నిర్వహిస్తున్నామన్నారు. నాడు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలు చేయడం కోసం మోడి ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికులు యూనియన్ ఏర్పాటుచేసుకోవడాన్ని, సమ్మె చేయడాన్ని ప్రశ్నార్థకం చేసిందని మోడి ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను మోడి ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. కార్మికులు మేడే పోరాట స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించడం కోసం ఈ నెల 7న భువనగిరిలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద జరిగే బహిరంగసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కబడ్డీలో ప్రథమ బహుమతి ఎం.నర్సింహా, ద్వితయ బహుమతి శ్రీనివాస్‌రెడ్డి టీమ్‌లు గెలుపొందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవయ్య, గ్రామ కార్యదర్శి మీసాల రవి, ఎమ్‌డి.జావెద్‌ఖాన్, మహేశ్, శ్రీధర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, లింగస్వామి, సంజీవ, రమేశ్, కిష్టయ్య, బిక్షం పాల్గొన్నారు.





**కార్మిక గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి**

**భూదాన్‌పోచంపల్లి:** మే డే వారోత్సవ లను పురస్కరించుకొని ఈ నెల 7న జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న కార్మిక గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. శనివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పొడిగిస్తూ కార్మికులకు నష్టం చేసే అనేక ప్రతిపాదనలతో నాలుగు లేపరుకోడులనుతీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు , నాయకులు లక్ష్మయ్య, కృష్ణ ,చెన్నయ్య ,లింగం, శ్రీను, నరసింహ ,యాదయ్య దర్శన్ లింగస్వామి మల్లయ్య, లచ్చయ్య, నరసింహ, నాగేషు ,పాండు, బసవయ్య ,వెంకటేశు,బాలకృష్ణ ,జంగయ్య ,పాండు ,సంతోష్ పాల్గొన్నారు

## ఘనంగా కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ- వలిగొండరూరల్**



మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా అమోర్ హాస్పిటల్ ఎండి కిషోర్ రెడ్డి కూకట్ పల్లి వారి మెగా ఫ్రీ హెల్త్ క్యాంప్ డాక్టర్ సంతోషిని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం సర్పంచ్ శశికళ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో డైమండ్ యూత్ సభ్యులు పాల్గొని కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఒక పాటను కానుకగా అందించారు.ఈ జన్మ దిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి ,ఉపసర్పంచ్ నరసింహ , మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ రమేష్, డైమండ్ యూత్ అధ్యక్షులు పబ్బు జయశంకర్, సింగం నిఖిల్, బిక్షపతి పాల్గొన్నారు.

## నేడు కార్మిక గర్జన సభ

**నవతెలంగాణ -భువనగిరి**

నేడు ఉదయం10 గంటలకు జిల్లాకేంద్రంలోని ఫ్రెండ్స్ చౌరస్తా వద్దమేడే వారోత్సవాలు ముగింపు సభ నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి మాయ కృష్ణ తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు, ఇతర రంగాల కార్మికులను హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య,మున్సిపల్ నాయకుడుఊదర్ రామచంద, కళమ్మ పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

**నవతెలంగాణ -తుర్కపల్లి**

గిరిజన సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ స్టేజి వద్ద 337.50 లక్షలతో బీటీ రోడ్డు ,మల్కాపూర్ గ్రామంలో 210 లక్షలతో బీటీ రోడ్డు పనులకు మంత్రి సత్యవతి రాథోడ్ ,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాదాపూర్ గ్రామంలోని పిఎస్ఆర్ గార్డెన్ లో గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలం, బొమ్మలరామారం మండలానికి బీటీ రోడ్ల అవసరాల నిమిత్తం 11 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు .దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను దేశ ప్రజలు కావాలని కోరుకుంటున్నారన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక ప్రణాళికలతో సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతికి ముందు రెండు కోట్ల రూపాయలతో హైదరాబాదులో బంజారా భవన్‌ను నిర్మిస్తామన్నారు. గిరిజన ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. రెండు మండలాల్లో గిరిజనులు ఎక్కువ శాతం ఉంటారని ఎమ్మెల్యే తమ దృష్టికి తీసుకురావడంతో నిధులను కేటాయించినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరి మరో 10 కోట్ల వరకు నిధులు మంజూరు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని గిరిజనులు అభివృద్ధి పథంలో నడవాలన్నారు .అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ,నియోజకవర్గ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, తెలంగాణ ట్రైకర్ చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రు నాయక్, మదర్ డెయిరీ చైర్మెన్ శ్రీకర్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిరి శెట్టి నరసింహులు, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కొండ్ర ముత్యాలు, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,గిద్దె కరుణాకర్, కోమటిరెడ్డి సంతోష, సర్పంచులు పోగుల ఆంజనేయులు, ఇమ్మడి మల్లప్ప, అమలా బాలకృష్ణ, వెన్నుకుచి రామ్మోహన్ శర్మ ,నాగారం మహేందర్ ,కల్లూరి ప్రభాకర్ రెడ్డి, సురేష్, నాంసాని సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.





## పెచ్చులూడుతున్న తహసీల్దార్ కార్యాలయ భవనం



**నవతెలంగాణ- ఆలేరుటౌన్**

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నాణ్యత ప్రమాణాలు లోపించడంతో స్లాబ్ పై పెంచు ఊడిపోయి, శిథిలావస్థకు చేరింది. ఆలేరు మండల రెవెన్యూ కార్యాలయం 2005 డిసెంబర్ 31వ తేదీన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టింది. గోడలు, స్లాబ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తో నిర్మాణం జరగాక , ఇసుక సిమెంటు ముడి సరుకులు సమపాళ్లలో లేకపోవడంతో వర్షానికి తడిసి పెచ్చులు ఊడిపోతుండడంతో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది బిక్కుబిక్కు మాంటు తమ విధి నిర్వహణ చేస్తున్నారు. నిత్యం మందులాదిమంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయం వస్తుంటారు, ఉద్యోగులు సైతం పనులు,విధులు నిర్వహించాల్సి ఉంటుంది. పెచ్చులుడుతున్న భవనాన్ని స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కలగజేసుకొని పునర్నిర్మించాలని, సుందరంగా తీర్చిదిద్దాలని రెవిన్యూ ఉద్యోగులు స్థానిక ప్రజలు కోరుతున్నారు

**పెచ్చులు ఊడిపోతుండడంతో భయాందోళన**
**సీనియర్ అసిస్టెంట్ క్రీస్ట్**



ఇటీవల కురుస్తున్న వర్షాలకు పెచ్చులు ఊడిపోతుండడంతో విధి నిర్వహణ చేస్తున్న క్రమంలో భయాందోళనగా ఉంది. గత రెండు సంవత్సరాల నుండి రెవిన్యూ కార్యాలయ భవనం , వర్షానికి తడిసి పెచ్చులు లోపల ఊడిపోతున్నాయి. గోడలు పగుళ్లు వచ్చాయి. ఎత్తం వచ్చే వారికి సైతం ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజా ప్రతినిధులు కలగజేసుకొని తహసీల్దార్ కార్యాలయం పునర్ నిర్మాణ పనులు చేపట్టి కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పట్టణపరిధిలోని బాలాజీనగర్‌లో వెంకటేశ్వరస్వామి తిరు కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా ఎంతోమంది పేద ప్రజల ఆకలి తీరుతుందన్నారు.రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ బర్మావత్ నాగ్యానాయక్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వీరేందర్‌నాయక్, టీడీపీ నాయకులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, కమిటీ అధ్యక్షులు బానోతు సైదులునాయక్, ప్రధానకార్యదర్శి బర్మావత్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎస్ఎస్‌రావు, పుల్లారావు,ఎన్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోట్యానాయక్, రాజు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తెలంగాణలో జరుగుతున్న దొరలదోపిడీ నుండి దొరల పెత్తనం నుండి బాధలో ఉన్న తెలంగాణ ప్రజలను ఓదార్చడానికి యూపీ మాజీ ముఖ్యమంత్రి బెహన్ మాయావతి బీఎస్పీ అధినేత్రి తెలంగాణ ప్రజలకు భరోసా ఇవ్వడానికి ఆదివారం సరూర్‌నగర్‌లో జరిగే సభకు బడుగు బలహీన వర్గాలు నిరుద్యోగులు యువత కలిసి ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు మల్లెపాక కృష్ణ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రం సందర్శన

**నవతెలంగాణ-నల్లగొండ రూరల్**

కనగల్ మండలం ఎస్. లింగోటం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగాని శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, కనగల్ మండల అధ్యక్షులు పులకరం బిక్షం, ఆవుల మధు, పాల్వాయి మహేష్, బూత్ అధ్యక్షులు, మండల నాయకులు కంచర్ల రవీందర్‌రెడ్డి, కోరే కోటేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో శనివారం పట్టణానికి చెందిన చేపూరి ప్రసన్న జ్యోతి స్టీఫెన్‌ల మొదటి కుమారుల జాన్ రీసెర్ఛ్ పుట్టినరోజు వేడుకల్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కాసర్ల వెంక టేశ్వర్లు, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు ఆర్.జగన్ నాయక్, ఉపసర్పంచ్‌మంగ్యానాయక్, సురేష్, భాస్కర్, ఎండీ. ఖదీర్ పాల్గొన్నారు.

# యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి

**నకిరేకల్** :ఈనెల 8న హైదరాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని టి పి సి సి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సభకు పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నకరేకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నిరుద్యోగ యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**నవతెలంగాణ-తుంగతుర్తి**

తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయం ముందు తొమ్మిది రోజులుగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు జగదీష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిలు చేస్తున్న సమ్మెకు అఖిలపక్షం పార్టీల నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు.ముందుగా కార్యదర్శులు బోనాలతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్దగల ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు.ఈ సంఘీభావానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడుతూ జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుడిగే మల్లేష్‌యాదవ్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, పల్లాసుదర్శన్, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లేపాక సాయిబాబా, బీఎస్పీ జిల్లా కోశాధికారి దాసరి శ్రీను,వివిధ పార్టీల మండల అధ్యక్షులు దొంగరిగోవర్ధన్, గాజుల మహేందర్, కొండగడుపుల నవీన్, నాయకులు ఓరుగంటి అంతయ్య, పెద్దబోయిన అజయ్, చెరుకుపల్లి లక్ష్మణ్, ఇది పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ కార్యదర్శులు ఎనగందుల వెంకటలక్ష్మి ,బరపటి కృష్ణ, శేఖర్ ,నవీన్, జ్యోతి, శ్వేత, వరలక్ష్మి, రమేష్ ,దత్తు,శ్రీకాంత్‌రెడ్డి, భీమారెడ్డి పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..

**చివ్వెంల:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిషత్ కార్యాలయం వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ తరపున సంఘీభావం, మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బచ్చలకూర రామ్‌చరణ్, జేపీఎస్‌లు పాల్గొన్నారు.

**కోదాడరూరల్:**గ్రామపంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు.పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కార్యదర్శులు నిర్వహిస్తున్న శాంతియుల ధర్నాకు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరివెంకటాచారి, నాయకులు సుమన్‌రెడ్డి, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

**మోతె:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష తొమ్మిదవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, ఐద్వా మండల నాయకురాలు ముల్కూరు మణెమ్మ,డీవైఎఫ్ఐ మండల నాయకులు ఎం.సాగర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంఘం అధ్యక్షులు సొందు, ఉపాధ్యక్షులు నగేష్,సంపత్, సతీష్, పూర్ణచందర్, మురళీ, మౌనిక, కవిత, నాగలక్ష్మి, సింధు పాల్గొన్నారు.



# పేదల ముఖ్యమంత్రి కేసీఆర్

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

పేద ప్రజల గురించి నిత్యం ఆలోచించే పేదల ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని వర్ధమానిగూడెం గ్రామంలో నిర్వహించిన మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు అనే కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినటువంటి పథకాలను సీఎం కేసీఆర్ తెలంగాణలో పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఆర్.దసురు నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఆర్.రాంబాబు నాయక్, సర్పంచులు ఇస్లావత్ శంకర్ నాయక్, ఎంపీటీసీ నేనావత్ రజిత ,ఉప సర్పంచ్ల ఫోరం డివిజన్ అధ్యక్షులు ఆర్.తులసి రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**నవతెలంగాణ-పెద్దవూర**

మండలంలోని కోమటికుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంట తండాకు చెందిన మూడవత్ కొట్యా నాయక్ కుమారుడు కిషన్ నాయక్ - సావిత్రి వివాహ రిసెప్షన్‌కు ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్‌కుమార్ శనివారం హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుర్రంపొడు జెడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్, వెనిగండ్ల పిఎసి చైర్మన్ రామారావు, పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్ నాయక్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, కేకే తండా సర్పంచ్ శంకర్ నాయక్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రమావత్ రవికుమార్ , గుర్రంపోడు మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ నగేష్ గౌడ్, బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు రవికుమార్, చందు నాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-అర్వపల్లి**

బీఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ భరోసా సభను జయప్ర దం చేయాలని ఆ పార్టీ జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ కోరారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

# 8న నిరుద్యోగసభను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-నాగారం**

ఈనెల 8న సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ నిరసన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న ప్రియాంక గాంధీ సభను కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల నాయకులు షేక్‌హుస్సేన్ కోరారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్ తరహాలో యూత్ డిక్లరేషన్ ఇవ్వడానికి ప్రియాంకగాంధీ వస్తున్నారని, యువకులు,నిరుద్యోగులు, ఆందోళన చెందొద్దన్నారు.



# దేవాలయానికి రూ.1,70,000 ల విరాళం

**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర మండలం తమ్మడపల్లి గ్రామంలో రాములవారి గుడి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.1,70,000 లు విరాళం దేవాలయ కమిటీకి అందజేశారు. కళ్యాణ మహోత్సవం ధ్వజస్తంభం విగ్రహ ప్రతిష్టలో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుందూరు జై వీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి రూ.1లక్ష విరాళం అందించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి రూ.50 వేలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి 20వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, కోట నాగిరెడ్డి, కొత్తలూరు సర్పంచ్ నులక శోభ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు కర్ణ కార్తిక్ రెడ్డి,నులక సిద్దు,గుర్రంపోడు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కమతం జగదీశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగలో హరి శంకర్ గౌడ్

**ఆలేరు రూరల్ :** మండలంలోని అరెగూడెం గ్రామంలో దుర్గమ్మ పండుగకు శనివారం ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారపోయిన బాల సిద్దులు, నాయకులు మాటూరు వెంకటేష్, గాజుల ప్రవీణ్, జంగయ్య, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**భూదాన్ పోచంపల్లి:** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పూర్తిగా ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంబిస్తున్నదని, వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోడ సుదర్శన్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. దేశంలో మత రాజకీయాలు కొనసాగిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడల నాగభూషణ్ ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,గీతా పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదగిరి, భీమగోని నరసింహ మాజీ మండల కార్యదర్శి,సుక్కంటి సాయిరెడ్డి రైతు సంఘం నాయకులు, సంగ్యం గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు , మునునూరి రాములు పోచంపల్లి మున్సిపల్ కమిటీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు

## చాడ మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం సర్టిఫికెట్ అందజేత

**భువనగిరి రూరల్ :** మోట కొండూరు మండలం చాడ గ్రామంలోని మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతనంగా ఏర్పడిన సందర్భంగా సర్టిఫికెట్ను శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి మహిళా సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రాజారాం, యాదాద్రి జిల్లా ముదిరాజ్ మహిళా సంఘాల అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన పద్మశాలి సంఘం అధ్యక్షులు

**ఆలేరురూరల్:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు కటకం మల్లేశం , మండల ఉపాధ్యక్షులు అంకం రాజు సహకా రంతో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. అనంతరం ఆలేరు మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర గారు, కటకం మల్లేశంనున్నాంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఆలేరు పట్టణ మరియు రూరల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

**మోత్కూర్:** వరుసగా కురుస్తున్న అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘం మండల నాయకులు దడిపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు ఐకేపీ కేంద్రంలో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం తెచ్చి పోయడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిందన్నారు. రైతులకు టార్పాలిన్లు, ఇవ్వకపోవడం, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం నిల్వలకు అనుకూలమైన స్థలం లేకపోవడంతో రైతులు వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పిట్టల చంద్రయ్య, అంతటి పరమేష్, గంటేపాక నర్సమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యం చెందొద్దు

**అడ్డగూడూర్ :** రైతులు అధైర్యం చెందవద్దని , తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని, నింపిన ధాన్యపు బస్తాలను వెంటనే అన్లోడ్ చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం కింద రూ.10 వేలు ప్రకటించిందని తెలిపారు.. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆర్థిక సహాయం

**బొమ్మలరామారం :** బొమ్మలరామారం మండల కేంద్రంలోని కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు శనివారం రోజుకి తొమ్మిది రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె శిబిరా న్ని నాగినేనిపల్లి ఎంపీటీసీ శ్రీ పక్కీరు రాజేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా కార్యదర్శుల సేవలను కొనియాడుతూ, వారి కి మద్దతు తెలిపినారు.సమ్మె కి మద్దతు గా రూ.5000 అందజేశారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేయాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలం ముగిసినందున వీరందరినీ వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జిల్లా అధ్యక్షులు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె ఆరో 9 రోజు కు చేరుకున్న సందర్భంగా మండల కేంద్రము లో సమ్మె శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు దాసరి పాండు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పంచాయతీరాజ్ విభాగం పనులతో పాటు ఇతర శాఖల విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి పేరు తెస్తున్న పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఉండడం తగదని అన్నారు.రాజ్యాంగబద్దంగా ఏర్పడ్డ స్థానిక సంస్థల పరిపాలన బాధ్యతల్లో ఏమాత్రం తేడా లేకున్నా గ్రేట్ 4 వారికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వేతనంలో భారీ తేడా ఉందని అన్నారు.317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు ర్యకల(శ్రీశైలం,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కోఆర్డినేటర్స్ టి.హనుమాన్, పద్మజ,వెంకటరమణ, భాను, పాపయ్య, సురేందర్ స్వప్న,తిరుపతి రెడ్డి,రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.





**సంస్థాన్ నారాయణపురం:** జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది. వారు ఈ సందర్భంగా నాలుగు యేండ్ల లో చేసిన పనులను ప్ల కార్డుల రూపంలో ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.దీక్షకు మద్దతుగా సామాజిక కార్యకర్త యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షులు చికూరి వెంకటేష్ గౌడ్,సమాచార పరిరక్షణ కమిటీ మునుగోడు అధ్యక్షుడు చిలువేరు సైదులు పాల్గొని ప్రసంగించారు కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిన వెంకటేష్ ,మండల కమిటీ అధ్యక్షుడు కే అమరేందర్ ,జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మమత , బి సుభాష్ , జి పాండు గౌరవ అధ్యక్షులు కె నరేష్ ఉపాధ్యక్షులు ఏ లక్ష్మి ఎస్ జ్యోతిర్మయి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ , గంగారం, కన్వీనర్ శ్రీశైలం, ట్రెజరర్ సిహెచ్ సతీష్ , సోషల్ మీడియా కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు ఎస్ కే పర్వీన్, జి సువర్ణ, ఎస్ సంతోష, ఎన్ వినయ్, ఏ దశరథ, బి శ్రీనివాస్, ఎండి రఫీ ,ఎ ఊషయ్య, ఎండి మెహబూబ్ , తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ :** తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. శనివారం భువనగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మద్దతునిచ్చి మాట్లాడుతూ సెక్రటరీల సకల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటూ వారి పట్ల కపట ప్రేమ కనబరుస్తుందన్నారు. . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు సిల్వర్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు రాజు, సురేందర్ రెడ్డి, మహేందర్ ,బూడిద వెంకటేష్ ,పద్మా రెడ్డి, అనిల్ , సంతోష్ , మహిళా కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఆలేరు రూరల్ :** మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది .శనివారం ఈ సందర్భంగా సమ్మెకు తూర్పు గూడెం గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేందర్, మల్లేష్ ,రాహుల్ రెడ్డి , కనకరాజు, ఇందిరా ,స్వప్న ,మీనా ,శ్రీకాంత్ రెడ్డి, తిరుమల చారి ,శ్రీలత ,సర్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ చీఫ్ మాయావతి ఎస్సీ వర్గీకరణ పట్ల సానుకూల ప్రకటన చేయాలి



- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిఇటుకల దేవేందర్ మాదిగ

**నవతెలంగాణ- భువనగిరి రూరల్**

తెలంగాణ భరోసా సభకు ఈ నెల 7న హైదరాబాద్ కు విచ్చేస్తున్నా బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను బలపరుస్తూ ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లా లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ,వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇటుకల దేవేందర్ మాదిగ దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ " ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఉండాలనేది కాన్షీరాం సిద్ధాంతం. ఆ సిద్ధాంతానికి బహుజన సమాజ్ పార్టీ కట్టుబడి ఉంటే , కాన్షీరాం మీద గౌరవం ఉంటే మాయావతి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతు తెలపాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. మాయావతి ప్రకటన కోసం రెండు తెలుగు రాష్ట్రాలలోని మాదిగ, ఉప కులాల ప్రజలంతా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజకవర్గ కన్వీనర్ సందెల శ్రీనివాస్ మాదిగ , కో కన్వీనర్ దుబ్బ దానయ్య మాదిగ, నాయకులు బోయ లింగా స్వామి మాదిగ గుడెపు మధు మాదిగ అన్నెంపల్లి సతీష్ మాదిగ సోమిడి రాజేష్ మాదిగ సోమరం జయరాజ్ కరుణాకర్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులకు జరిమానా

**నవతెలంగాణ- యాదగిరిగుట్ట**

యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ 82 మంది వ్యక్తులకు ఆలేరు సీఎం కోర్టు జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ శివశంకర్ గౌడ్ తెలిపారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ 44 మందికి రెండు వేల రూపాయల జరిమానా,27 మందికి ?2000 జరిమానాలతో పాటు ఒకరోజు శిక్ష,ఆరుగురికి 2000 రూపాయలు జరిమాన తో పాటు రెండు రోజుల జైలు శిక్ష ,ఒకరికి 2000 రూపాయలు జరిమానాలతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష కోర్టు విధించింది అన్నారు.జరిమానా మొత్తం లక్ష 64000 ఉంటుందని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినప్పుడు వాహనాలు నడిపిన వారి అనుచరులను ఉద్దేశించి డ్రంకన్ డ్రైవ్ వల్ల కలిగే అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.అడిషనల్ ఇన్స్పెక్టర్ యాదగిరి ,ఎస్సై లు,శ్రీనివాస్ లక్ష్మీనారాయణ ,రాజు ,శివకుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడు ఆంబోజు అనిలకు డీసీపీ ప్రోత్సాహం

**నవతెలంగాణ - భువనగిరి**

అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఎంపికైన ఆంబోజు అనిల్ కుమార్ను డీసీపీ ఎం.రాజేశ్‌చంద్ర ప్రోత్సహించారు. శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆంబోజు అనిల్ కుమార్ ఈనెల 12 నుంచి 20 వరకు ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్ -2023 సౌత్ కొరియాలో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటున్నారు. సందర్భంగా డిసిపి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడల్లో విజేతగా నిలిచి పోలీస్ డిపార్ట్మెంట్ కు,మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సెక్యూరిటీ వింగ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## పోరాటాలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**నవతెలంగాణ- మోత్కూర్**

ప్రజా సమస్యలు పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని పోరాటాలతో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంలో సీపీఎం ముందంజలో ఉంటుందని సీపీఎం సీనియర్ నాయకులు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వనం శాంతికుమార్ అన్నారు. మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో శనివారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటిమట్ల గ్రామం కమ్యూనిస్ట్ పార్టీకి అడ్డా అని, పాత తరం నాయకుల పోరాటాల ఫలితంగా గ్రామంలో ఎన్నో సమస్యలను పరిష్కరించామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో శాయశక్తులా పని చేసి సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు. సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి రాచకొండ కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, దడిపెల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, రాచకొండ సుధాకర్, బండి రవి, మెతుకు సాయిలు, సోమయ్య, సాంబయ్య, మెతుకు అంజయ్య, రసూల్, సుగుణమ్మ, రాములమ్మ, మెతుకు సత్తమ్మ దొండ రాములు, సత్తమ్మ, ఇస్తారి, యాదగిరి, కురిమేటి యాదమ్మ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లపై గమ్యం చేరేదెలా?

**నవతెలంగాణ-చండూర్**



ప్రజల రాకపోకలు సాఫీగా సాగేందుకు నిర్మించిన రహదారులు గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. చండూరు నుండి మాల్ వరకు ఉన్న రెండు వరుసల ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి అధ్వానంగా మారింది. నిత్యం ఈ రహదారి మీదుగా వందలాది వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. మర్రిగూడ మండలం చర్లగూడెంలో నిర్మిస్తున్న నిర్మిస్తున్న జలాశయం నిర్మాణ పనులకు చండూరు మండల పరిధిలోని పలు చెరువుల నుంచి భారీ వాహనాల ద్వారా మట్టిని ఈ రోడ్డు గుండా తరలించడం వల్ల పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి రహదారి అస్తవ్యస్తంగా మారింది. చండూరు పరిసర ప్రాంతాల నుంచి హైదరాబాద్కు వెళ్లే వాహనదారులు ప్రయాణం దూరం ఎక్కువగా ఉంటుందని ఈ రోడ్డు గుండ పగలు రాత్రి సమయంలో ప్రయాణిస్తారు. రాత్రివేళలో ప్రయాణించేవారు రోడ్లపై ఉన్న గుంతలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డు మీదుగా ప్రయాణించే వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనాలు వాపోతున్నారు. ఈ రహదారి గుండా ఎవరైనా కొత్తవారు ప్రయాణిస్తే రోడ్డుపై ఉన్న గుంతలతో ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పాట గుంతలను పూడ్చేందుకు మరమ్మత్తులు చేయించి ప్రయాణికులను ప్రమాద బారి నుంచి కాపాడాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

**ద్విచక్ర వాహనంపై వెల్లడం కష్టంగా ఉంది**
**గాదేపాక చంద్రయ్య (ధోని పాముల)**

మా గ్రామం నుండి చండూరుకు, ఇతర గ్రామాలకు వెళ్లాలంటే కష్టంగా మారింది. పెద్ద పెద్ద టిప్పర్లు భారీ వాహనాలు ఓవర్ లోడుతో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయి. అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. రోడ్డు గుండా వెళ్లి చాలాసార్లు పడిన సందర్భాలు ఉన్నాయి. ఏదైనా వాహనాలు వచ్చినప్పుడు వాటిని తప్పించబోయి కింద పడే అవకాశం ఉంది. వానదాలు చాలామంది కిందపడ్డారు. దెబ్బలు కూడా తగిలాయి. అయినా అధికారులలో చలనం లేదు.

## ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

పట్టణంలోని రామచంద్రగూడెం బైపాస్ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను వన్ టౌన్ పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. వేములపల్లి మండలం రావులపెంట వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ లు పట్టణానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. అనుమతి లేని ట్రాక్టర్ లను గుర్తించిన వన్ టౌన్ పోలీస్ లు 5ట్రాక్టర్లు గుర్తించి సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని రెవిన్యూ పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## ఫిర్యాదులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష**

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**



రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా కొనుగోలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు సంబంధించిన బిల్లులను సత్వరమే చెల్లించేందుకు చొరవ చూపాలని ఆమె సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ పథకంతో పాటు కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఎరువుల నిల్వలను సమకూర్చుకోవడం, జీ.ఓ నెం.లు 58 , 59 , 76, 118 అమలు, ఆయిల్ పామ్ లక్ష్య సాధన తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ సూచనలు చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సేకరించి, పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చూసుకోవాలన్నారు. .ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,కొనుగోలు,చెల్లింపు ల విషయం లో నిర్లక్ష్యం వహించ వద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ టీ. వినయ్ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రతి రోజూ 40 కోట్ల విలువ గల ధాన్యం సరాసరి 18 వేల మెట్రిక్ టన్నుల నుండి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం కు చెల్లింపులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా, రైస్ మిల్లులకు సీ ఎం ఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని నిర్దిష్ట గడువులోగా మిల్లింగ్ జరిపి పౌర సరఫరాల శాఖకు బియ్యం నిల్వలు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సి.ఎస్. సూచించారు. పది రోజుల వ్యవధిలో కనీసం యాభై శాతం బియ్యం నిల్వలను పౌర సరఫరాల శాఖకు రైస్ మిల్లర్లు చేరవేసేలా చూడాలని గడువు విధించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు శిబిరాలను విరివిగా సందర్శిస్తూ, క్షేత్రస్థాయిలో ఇవి మరింత సమర్ధవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు.ఆరోగ్య మహిళా, కంటి వెలుగు కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోందని, వీటి ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలందేలా చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే కంటి వెలుగు కార్యక్రమం 69 రోజులు పూర్తి చేసుకుందని, ఇదే తరహాలో మిగిలిన 31 రోజుల పాటు శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాల పంపిణీ త్వరగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు వినియోగించుకునేలా చూడాలని, ఈ కార్యక్రమం అమలవుతున్న ఆసుపత్రులను క్రమం జిల్లా కలెక్టర్ లు,సీనియర్ అధికారులు క్రమం తప్పకుండా సందర్శిస్తూ అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా,అదనపు కలెక్టర్(రెవెన్యూ) భాస్కర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

**నవ తెలంగాణ-వలిగొండ**




రాష్ట్ర వ్యాపితంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్నవారందరిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో 9రోజులో భాగంగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా వారికి సంపూర్ణ మద్దతునిచ్చి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రొబేషన్ కాలం ఏప్రిల్ 2022కే పూర్తయ్యింది. అయినా మరొక్క సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. ఈ గడువు కూడా 11ఏప్రిల్ 2023తో ముగుస్తున్నది. జీవో నంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయతి కార్యదర్శులకు న్యాయం చేయాలి. పరస్పర బదిలీలు మరియు స్పౌస్ బదిలీలకు అవకాశము కలిపించాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీ నారాయణ, తండ వెంకటేష్,పంచాయితీ కార్యదర్శులు వీసం నరేందర్,జోగు సైదులు,శివ కుమార్,గంగాపురం సాయి కుమార్,కవిత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

**నిడమనూరు** : గత 9 రోజులుగా పంచాయితి కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ ను అమలు చేయాలనీ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వేంటనే వారిని రెగ్యులర్ చేయాలనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులూ కుందూరు జైవీర్‌రెడ్డీ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోనీ మండల పరిషత్ అవరణలో పంచాయితి కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో వారికీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ యడవెళ్ళి వల్లభ్‌రెడ్డి, మండల అధ్యక్షడు అంకతి సత్యం, నర్సింగ్, విజయ్ కుమార్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, ముంగీ శివమారయ్య, పోలే రవి, పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్** : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో ఈ నిరసన సమ్మెకు సంఘీభావంగా చిట్యాల మండల పరిషత్ అధ్యక్షులు కొలను సునీత వెంకటేష్ పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎంపీపీ కొలను సునీత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుంకేనపల్లి సర్పంచ్ కక్కిరెని బొందయ్య, చిన్నకాపర్తి సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్, ఆరెగూడెం సర్పంచ్ అరూరి లాలమ్మ స్వామి, ఎంపీటీసీ దేవరపల్లి సత్తి రెడ్డి, పార్టీ కార్యకర్త లు, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మార్పు కోసం అందరితో పనిచేసే 'మారం'

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



సమాజ మార్పు అందరితో కలిసి పనిచేసి మమేకం అయ్యే మహా మనిషి మారం శ్రీనివాస్ అని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడ్గుల శ్రీనివాస్, మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాబురావు, డాక్టర్ జాడి రాజు, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మారం శ్రీనివాస్‌కు ఏర్పాటు చేసిన సన్మానం, అభినందన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగిగా విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ భాధ్యతలు నిర్వహిస్తూనే కొద్దిపాటి సమయంలో నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సమాజిక వైతాళికుడిగా సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే మహా వ్యక్తిగా కొనియాడారు. అనంతరం శాలువాలు, పూల దండాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి పీడీ అడ్విన్, రిటైర్డ్ ఎమ్మార్వో దైద నాగయ్య, దాసరాజు జయరాజు, నల్లగంతుల నాగభూషణం, అక్కి మోహన్, చిన్న పంగు గోపయ్య, సూపరిండెంట్ మట్టయ్య, కేవీపీఎస్ మల్లయ్య, బూర్గు వెంకులు, గోలి కృష్ణ, సంఘం నాయకులు బూర్గు జ్ఞాన ప్రకాష్, మడుపు సైదులు, గుడిపాటి శ్రీరాములు, చింతపల్లి లచ్చయ్య, దైద వెంకటరత్నం, తాళ్లపల్లి వినయ్, కుమార్ లయన్, పెరపాక కృష్ణ, అన్నేపాక బిక్షం, పేరం దివాకర్, మేక చంద్రశేఖర్, పేరం దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకన్నకు సన్మానం

**నవ తెలంగాణ -బొమ్మలరామారం**

మండల దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఐ వెంకన్నకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ చరిత్ర లో ఎక్కువ రోజులు పని చేసిన ఎస్ఐలలో వెంకన్న రెండో స్థానంలో నిలిచారని అందుకు ఆయన చేసిన సేవలే నిదర్శనమన్నారు. కుల మతాలకతీతంగా, శాంతి భద్రతల విషయంలో పార్టీలకతీతంగా, అన్ని వర్గాలకు ఒకే రకమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలారం జంగయ్య,పర్రె వెంకటేష్,మైలారం రామకృష్ణ,పరీద ప్రదీప్ కుమార్,బొర్ర నర్సింహ్మా ఊట్ల రాంబాబు, మైలారం నర్సింహ్మామైలారం సుదర్శన్, బాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మండల దీక్ష

**నవ తెలంగాణ -రాజాపేట**

మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 270వ రోజుకు చేరింది. ఈ దీక్షకి చల్లురిచిన్నపోచయ్య, కలకుంట్లకొమురయ్య, బండరీరాజు ,కటకంనగేష్ ,కటకంప్రశాంత్ కటకంగణేష్ ,కటకంశివ, రచ్చనర్సింహులు, బత్తినిబాలయ్య, మైలారంబాలస్వామి, గణపురంనర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి గట్టు సుదర్శన్ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, రామిండ్ల నరేందర్, గుర్రం సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మేడే వారోత్సవాలు

**నవతెలంగాణ - భువనగిరి**

మే డే ను పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లో మేడే వారోత్సవాలను ఆ సంఘం పట్టణ కన్వీనర్ గందమల్ల మతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ వారి కాలంలో కార్మికులకు కార్మిక చట్టాలు పని గంటలు లేక కార్మికుల తో వైటీ చాకిరీ చేయించుకుంటున్న యాజమాన్యాలకు వ్యతిరేకంగా అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు పెద్ద ఎత్తున చేసిన పోరాటం చేశారన్నారు. మృతిచెందిన కార్మికుల స్మారకార్థం మేడేని నిర్వహిస్తామన్నారు.ఆ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నామన్నారు నేడు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను తెచ్చిందన్నారు ఆ చట్టాలను వ్యతిరేకిస్తూ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాములు, శాంతమ్మ, మంజుల, కుమారి రాములు, లక్ష్మీనరసమ్మ, పాల్గొన్నారు.

## విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ- ఆలేరురూరల్**

ఈ నెల 8న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే నిరుద్యోగ జంగు సైరన్ సభను విజయంతం చేయాలని సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ ఎరుకల గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ప్రియాంకగాంధీ హాజరుకానున్నట్టు తెలిపారు.

**వెంటనే పూర్తి చేయాలి**
**డీవైఎఫ్ఐ నాయకులు కర్నాటి సుధాకర్**

రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేయకుండా సంపూర్తిగా వదిలేయడం వల్ల ప్రయాణికులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి వెంటనే పూర్తి చేయాలి అనేక మంది వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ కిందపడి గాయాలకు గురవుతున్నారు.రోడ్డుపై పోసిన కంకర రాళ్లు ఒత్తుకొని ద్విచక్ర వాహనాలు పంచర్లకు గురవుతున్నాయి.స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సంబంధిత కాంట్రాక్ట్ తోటి త్వరగా పనులు పూర్తి చేయించాలి.

## సబ్సిడీ కొనసాగించాలి

**నవతెలంగాణ-నకిరేకల్**

చేనేత పవర్ లూమ్ వృత్తిదారులకు సరఫరా చేసే విద్యుత్ సామర్థ్యాన్ని 10 హెచ్ పీ నుండి 15 హెచ్ పీ వరకు పెంచి యూనిట్ చార్జీలో సబ్సిడీని కొనసాగించాలని ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని విద్యుత్ ఏఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల సమస్యల పరిష్కారం వేదికలో ఆయన మాట్లాడారు.వినియోగదారులు ఏదుర్కొనే సామూహిక సమస్యలన్నింటినీ వ్యక్తి ఆర్థికంగా భరించేది కాకుండా డిపార్ట్‌మెంట్ భరించాలన్నారు. ఇళ్ళ పై నుండి, వ్యవసాయ పంట కోసుకునేందుకు ఆటంకమైన విద్యుత్ లైన్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని, ప్రకృతి విలయాలు సంభవించనప్పుడు విద్యుత్ జాప్యం జరగవద్దనీ కోరుతూ ఛైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ వేదికలో 25 మంది నుండి ఫిర్యాదులు తీసుకున్నారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ కె దిలీప్ కుమార్, టెక్నికల్ సభ్యులు పి నాగేశ్వరరావు, నలగొండ డి ఈ ఈ శంకరయ్య, నకిరేకల్ ఏ డి ఈ శ్రీకాంత్, ఏఈలు, వినియోగదారులు పాల్గొన్నారు.